www.asthram.com
RNI : TGTEL/25/A1872
సామాన్యుడి అస్త్రం
తెలుగు దినపత్రిక
ఆదివారం 3 ఆగస్టు 2025
హైదరాబాద్
సంపుటి : 1 సంచిక : 5 పేజీలు : 08 వెల:2/-

## 'ఆపరేషన్ అఖల్'లో ఉగ్రవాది హతం

**న్యూఢిల్లీ:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం పాక్ ఉగ్రవాదల ఏరివేతకు భారత్ నడుంబిగించింది. తాజాగా కుల్గామ్ జిల్లాలో ఉగ్రవాద నిరోధక ఆపరేషన్ జరుగుతోంది. ఈ నేపథ్యంలో భద్రతా దళాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఒక ఉగ్రవాది మృతి చెందాడని రక్షణశాఖ అధికారులు తెలిపారు. ఉగ్రవాదులకు సంబంధించి అందిన నిఘా వర్గాల సమాచారం ఆధారంగా దక్షిణ కశ్మీర్‌లోని కుల్గామ్ జిల్లాలోని అఖల్ అటవీ ప్రాంతంలో భద్రతా దళాలు కార్డన్ సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ నేపథ్యంలోనే ఒక ఉగ్రవాది హతమయ్యాడని పోలీసు అధికారి ఒకరు తెలిపారు. రాత్రిపూట అడపాదడపా కాల్పులు కొనసాగాయని, అప్రమత్తమైన దళాలు దాడులను కొనసాగిస్తూ, ఉగ్రవాదులకు ఉచ్చు బిగించాయి. ఇప్పటివరకు భద్రతా దళాలు ఒక ఉగ్రవాదిని మట్టుబెట్టాయని భారత సైన్యంలోని చినార్ కార్ప్స్ 'ఆపరేషన్ అఖల్'కు సంబంధించిన తాజా విజయాన్ని వెల్లడించింది. కుల్గామ్ జిల్లాలోని అటవీ ప్రాంతంలో ఉగ్రవాదుల ఉనికికి సంబంధించిన నిఘా సమాచారం అందిన వెంటనే భద్రతా దళాలు తమ ఆపరేషన్ ప్రారంభించాయి. అడవుల్లో దాక్కున్న ఉగ్రవాదులపై కాల్పులు జరిపాయి. జమ్మూలోని పూంచ్ జిల్లాలోని నియంత్రణ రేఖ (ఎల్‌ఓసి) సమీపంలో దీనికి ముందు జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు చొరబాటు యత్నంలో హతమయ్యారు.

# రాహుల్‌ని ప్రధానిగా చేసి చూపిస్తాం



- దేశానికి స్వాతంత్య్రం తెచ్చిన పార్టీ కాంగ్రెస్
- భాజపా, భారత రాష్ట్ర సమితి, జేడీ, బీజేడీ, ఆర్జేడీ.. ఏ పార్టీ అయినా స్వాతంత్య్రం తర్వాతే వచ్చాయి
- వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో భాజపాకు 150 సీట్లు దాటకుండా చూస్తాం
- "ఇతర పార్టీలు ఎన్నికల్లో గెలిస్తే కుర్చీలో, ఓడితే ఇంట్లో కూర్చుంటాయి
- ఎన్నికల్లో ఓడినా, గెలిచినా ప్రజల మధ్యే ఉన్న పార్టీ కాంగ్రెస్.
- కార్యకర్తగానే ప్రజల కోసం రాహుల్‌గాంధీ పనిచేశారు
- సామాజిక న్యాయం కోసం 25 ఏళ్లుగా పోరాడుతున్నారు.

దిల్లీ

దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి చేసింది కాంగ్రెస్ పార్టీ అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దిల్లీలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ వార్షిక న్యాయ సదస్సులో ఆయన మాట్లాడారు. దేశానికి స్వాతంత్య్రం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ అని.. భాజపా, భారత రాష్ట్ర సమితి, జేడీ, బీజేడీ, ఆర్జేడీ.. ఏ పార్టీ అయినా స్వాతంత్య్రం తర్వాతే వచ్చాయని తెలిపారు. "ఇతర పార్టీలు ఎన్నికల్లో గెలిస్తే కుర్చీలో, ఓడితే ఇంట్లో కూర్చుంటాయి. ఎన్నికల్లో ఓడినా, గెలిచినా ప్రజల మధ్యే ఉన్న పార్టీ కాంగ్రెస్. మోదీ నేతృత్వంలో రాజ్యాంగం ప్రమాదంలో ఉంది. 11 ఏళ్లుగా సామాజిక న్యాయం కోసం ఆలోచించట్లేదు. వక్రమార్గంలో ఉన్న నేతలను రెండు చెంపదెబ్బలు కొట్టయినా దారిలోకి తెచ్చేందుకు కాంగ్రెస్ కృషి చేస్తోంది. మా పార్టీ దేశానికి ఏం చేసిందని విమర్శిస్తున్నారు. 140 ఏళ్ల క్రితం దేశ ప్రజల స్వాతంత్య్రం కోసం కదం తొక్కింది. ఆంగ్లేయులను ఓడించింది. భారత్ నుంచి ఉగ్రవాదులను పారద్రోలేందుకు ఇందిరాగాంధీ - మిగతా3లో



## మహాదేవుని ఆశీస్సులతో 'పహల్గామ్'పై ప్రతీకారం

- ఆపరేషన్ సిందూర్ విజయాన్ని మహాశివుని పాదాలకు అంకితమిస్తున్నాను'
- 'ఆపరేషన్ సిందూర్ తర్వాత మొదటిసారి కాశీకి వచ్చాను
- ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్‌లో ఉగ్రదాడిలో 26 మంది అమాయకులు దారుణంగా హత్యకు గురయ్యారు.
- బాధిత కుటుంబాలకు ఈ దుఃఖాన్ని తట్టుకునే శక్తిని ప్రసాదించాలని నేను కాశీ విశ్వనాథుణ్ణి ప్రార్థించాను'

2లో..



## రైతును రారాజును చేయడమే మోదీ లక్ష్యం!!

- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్
- ఎరువుల కోసమే సబ్సిడీ రూపంలో రూ.11 లక్షల కోట్లకుపైగా ఖర్చు చేశాం
- కనీస మద్దతు ధర అందించేందుకు రూ.16 లక్షల 35 వేల కోట్లు ఖర్చు చేసిన మోదీ సర్కార్
- కిసాన్ సమ్మాన్ నిధి పేరుతో రైతుల ఖాతాల్లో రూ.3 లక్షల 69 వేల 561 కోట్లు జమ..
- దేశంలోని ఎంపీలంతా సైకిళ్ల పంపిణీ గురించి వాకబు చేస్తున్నారు

కరీంనగర్

11 ఏళ్లలో రైతుల కోసం రూ.71 లక్షల కోట్లు ఖర్చు చేసిన మోదీ ప్రభుత్వం ఎరువుల కోసమే సబ్సిడీ రూపంలో రూ.11 లక్షల కోట్లకుపైగా ఖర్చు చేశాం. - మిగతా3లో

## పారిశ్రామికవేత్తలపై దాదాగిరి.. అభివృద్ధికి అడ్డంకిగా మారుతోంది

2లో..

# చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

- ప్రపంచంతో పోటీ పడాలనే స్పోర్ట్స్ పాలసీ తీసుకువస్తున్నాం
- హెచ్ఐసీసీలో తెలంగాణ స్పోర్ట్స్ కాంక్లేవ్
- తెలంగాణ స్పోర్ట్స్ పాలసీని ఆవిష్కరించిన సీఎం రేవంత్‌రెడ్డి
- చదువుల్లోనే కాకుండా క్రీడల్లో కూడా యువత రాణించాలన్న సీఎం



హైదరాబాద్

క్రీడల్లో రాష్ట్ర యువత ప్రపంచంతో పోటీ పడాలనేదే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. క్రీడల్లో రాజకీయ జోక్యం లేకుండా చదవుతో పాటు ఆటల్లో రాణించే పిల్లల్ని ప్రోత్సహించేలా నూతన క్రీడ విధానాన్ని తీసుకొచ్చినట్లుగా ఆయన తెలిపారు. ఒలింపిక్స్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వాలనే కేంద్రం విధానాలకు అనుగుణంగా రాష్ట్రం ప్రణాళికలు సిద్ధం చేసిందని సీఎం స్పష్టం చేశారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో తెలంగాణ స్పోర్ట్స్ కాంక్లేవ్ తొలి ఎడిషన్‌ను క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించారు. - మిగతా3లో



## ఆ అణుబాంబును పేల్చనివ్వండి

- రాహుల్‌కు రాజ్‌నాథ్ సింగ్ కౌంటర్
- తనవద్ద అణుబాంబు ఉందని రాహుల్ గాంధీ అన్నారు.
- గతంలో భూకంపం అంటూ హెచ్చరికలు చేశారు
- కానీ తర్వాత అది తుస్సుమంది

2లో..



## నేను రాజును కాను.. కావాలనుకోవడం లేదు

- రాహుల్ గాంధీ వ్యాఖ్యలు..
- దేశంలో ఎన్నికల వ్యవస్థ ఇప్పటికే చచ్చిపోయింది
- 2024 లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగింది
- దాదాపు 70 నుంచి వంద స్థానాల్లో రిగ్గింగ్ జరిగి ఉండవచ్చు

2లో..

## పార్లమెంట్ సాక్షిగా తప్పుడు లెక్కలు చెప్పడం శోచనీయం

# 50 ట్రిప్స్.. జీరో రిజల్ట్స్!

- సీఎం రేవంత్ ఢిల్లీ పర్యటనలపై కేటీఆర్ సెటైర్లు
- రేవంత్ ఢిల్లీ యాత్రలకు.. తెలంగాణకు ఏ సంబంధం లేదు
- మొదటి పని – ఫ్లైటు టికెట్ బుక్ చేయడం! రెండో పని – ఢిల్లీకి పోవడం!
- మూడో పని– ఖాళీ చేతులతో తిరిగి రావడం!
- రైతులు పొలాల్లో జల్లడానికి యూరియా లేదు.. సాగునీళ్లు రావు.. తాగునీళ్లు లేవు..



హైదరాబాద్

హస్తిన యాత్రలో సీఎం రేవంత్ రెడ్డి అర్ధ శతకం సాధించారు.. 50 ట్రిప్స్.. జీరో రిజల్ట్స్ అని పేర్కొంటూ సీఎంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెటైర్లు వేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఫైల్స్‌తో కాకుండా ఫ్లైట్ బుకింగ్స్‌తో రేవంత్ రెడ్డి నడిపిస్తున్నారు. రేవంత్ ఢిల్లీ యాత్రలకు.. తెలంగాణకు ఏ సంబంధం లేదు అని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలన చేపట్టాక రేవంత్ చేసిన మూడు పనులు ఇవే.. మొదటి పని – ఫ్లైటు టికెట్ బుక్ చేయడం! రెండో పని – ఢిల్లీకి పోవడం! మూడో పని– ఖాళీ చేతులతో తిరిగి రావడం! అని కేటీఆర్ పేర్కొన్నారు. రైతన్నలు ఇబ్బందులను - మిగతా3లో



## దేవగౌడ మనవడికి జీవితఖైదు

- పని మనిషిపై అత్యాచార కేసులో బెంగళూరు ప్రజా ప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం దోషిగా తేల్చిన సంగతి తెలిసిందే.
- ప్రజ్వల్‌కు జీవిత ఖైదుతో పాటు రూ. 5 లక్షలు జరిమానా
- బాధితురాలికి రూ.7 లక్షలు చెల్లించాలని ఆదేశించింది.
- అత్యాచారం చేసి బెదిరించాడని గతేడాది మహిళ ఫిర్యాదు

2లో..



# అదృశ్యం కేసు హత్యగా మారింది

**గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి కేసు వివరాలు తెలియపరుస్తూ**

ములుగు గ్రామానికి చెందిన ఐకేపీ ఉద్యోగి తిగుల్ల నెహ్రూ (వయసు 35) జూలై 28వ తేదీ ఉదయం ఐకేపీ కార్యాలయానికి వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ములుగు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ములుగు ఎస్ఐ విజయ్ కుమార్ కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు ములుగు ఎస్ఐ విజయ్, గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి, కేసు పరిశోధనలో భాగంగా ప్రాధమిక దర్యాప్తులో సీసీటీవీలు, నూతన సాంకేతిక విధానం ఆధారంగా నిందితులను గుర్తించారు. ప్రధాన నిందితుడు గామిలీపురం మహేష్, మజిద్‌పల్లి గ్రామానికి చెందిన వ్యక్తిగా నిర్ధారణ అయింది. ఇతను రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఉన్నాడు.

హత్యకు దారితీసిన పరిస్థితులు (వివరాలు):

ప్రధాన నిందితుడు గామిలీపురం మహేష్ మేజిద్‌పల్లి గ్రామంలో నివసిస్తున్నాడు. ఇతనికి 2011లో పిడిచేడ్ గ్రామానికి చెందిన స్వప్న అనే మహిళతో వివాహం జరిగింది. వారికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. వీరిలో ఒకరు కొండపాక సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతూ ఉండగా, అక్కడ %ూజు% (ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్)గా పనిచేస్తున్న నిషా రాణితో పరిచయం ఏర్పడింది. వీరి మధ్య పరిచయం తరచూ ఫోన్ కాల్స్, వాట్సాప్ మెసేజ్‌ల ద్వారా సాగి, తరువాత వివాహేతర సంబంధంగా మారింది. నిషారాణి కూడా వివాహితురాలే.

2019లో మహేష్‌కు ములుగు ఐకేపీ సెంటర్లో పనిచేసే తిగుల్ల నెహ్రూతో పరిచయం ఏర్పడింది. వీరిద్దరూ కలిసి మరియు చిట్ ఫండ్ లావాదేవీల్లో పాల్గొంటూ, వ్యక్తిగత విషయాలు కూడా పంచుకునేవారు. నెహ్రూ కి కొంత



మంది మహిళల తో వివాహేతర సంబందాలు ఉన్న విషయం కూడా మహేష్ కు తెలియడం వలన మహేష్ అసూయ పెంచుకొన్నాడు అయితే, ఇటీవల చిట్ ఫండ్ కమీషన్ విషయంలో విభేదాలు ఏర్పడ్డాయి. నెహ్రూ అనేకసార్లు కమీషన్ మొత్తాన్ని తన ఒంటరిగా తీసుకోవడం, నిషారాణిపై అసభ్యంగా మాట్లాడడం, ఆమెతో శారీరక సంబంధం కోరినట్టు వ్యాఖ్యలు చేయడం వల్ల మహేష్ తీవ్రంగా కోపం పెంచుకున్నాడు. 2025 జూలై 28న నిషారాణి వద్ద ఉన్న బంగారాన్ని మహేష్ తీసుకొని మైక్రో ఫైనాన్స్ లిమిటెడ్ %-% వర్గల్ బ్రాంచ్ వద్ద ?58,600 రుణం తీసుకున్నాడు. ఆ డబ్బును చిట్ ఫండ్ బాకీల కోసం వినియోగించనున్నట్టు ఆమెకు చెప్పినా ఆమె నమ్మలేదు. అందుకే, నెహ్రూను హామీదారుగా తీసుకురావాలని ఆమె చెప్పింది. ములుగు వద్ద నెహ్రూను కారులో తీసుకుని వెళ్లి నిషారాణి ఇంటికి తీసుకెళ్లారు. అక్కడ నెహ్రూ మళ్ళీ అసభ్య వ్యాఖ్యలు చేయడంతో, మహేష్ కోపంతో అతన్ని గుద్దడంతో ఆయన అపస్మారక స్థితికి చేరాడు. వెంటనే, ఇంట్లో ఉన్న వైర్‌తో బిగించి గొంతునులిమి హత్య చేశాడు. శవాన్ని కారులో ఉంచి బయటకు తీసుకెళ్లాడు. అనంతరం, నిషారాణికి విషయం తెలియజేసి, ఆమె తండ్రి నారదాసు కొమురయ్య సాయంతో మృతదేహాన్ని దాచేందుకు గగ్గిల్లాపూర్ గ్రామానికి వెళ్లాడు. మొదట మృతదేహాన్ని పొలాల్లో దాచి, తర్వాత సరైన వాహనం లభించిన తరువాత, మృతదేహాన్ని రాళ్లతో కట్టి చెరువులో పడేశాడు. ఉబ్బని వినయ్ అనే వ్యక్తి, నెహ్రూ ఫోన్ నుండి ఆయన భార్యకు ఫేక్ కాల్ చేసి "అన్న రాడు, రేపు వస్తాడు" అని చెప్పాడు. నిందితుడు మహేష్, నెహ్రూ భార్యకు ?15,000 చిట్ ఫండ్ డబ్బును ఇచ్చి అతను బాగానే ఉన్నట్లు నమ్మించడానికి ప్రయత్నించాడు. హత్య అనంతరం, మహేష్, నెహ్రూ యొక్క మొబైల్‌ను ములుగు కొండపోచమ్మ కెనాల్ పడేసి ట్రేస్ కాకుండా జాగ్రత్తపడ్డాడు. స్వయంగా పోలీసులకు మృతదేహాన్ని పడేసిన ప్రదేశాన్ని, నిషారాణి నివాసాన్ని, చూపించాడు.

దర్యాప్తులో రెండు కార్లు, నాలుగు మొబైల్ ఫోన్లు, ఒక %ఒమూ% ఎక్సెల్ మోటార్ బైకు, మైక్రో ఫైనాన్స్ లోపడ్డ బంగారు రుణపు రసీదు నిషారాణి ఇంటి వివరాలు, నెహ్రూ మొబైల్ కాల్ ట్రేసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు స్వయంగా మృతదేహాన్ని పడేసిన ప్రదేశాన్ని, నిషారాణి నివాసాన్ని, వాహనాల వివరాలను పోలీసులకు చూపించాడు.

ప్రధాన నిందితుడు

1 గామిలీపురం మహేష్,

2 సహ నిందితులు నిషారాణి,

3 ఉబ్బని వినయ్,

4 నారదాసు కొమురయ్య నలుగురిని అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్కు పంపించడం జరిగిందని సీఐ ఒక ప్రకటనలో తెలిపారు.

# దేవగౌడ మనవడికి జీవితఖైదు

**బెంగళూరు:** లైంగిక దాడి కేసులో కర్ణాటక మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు జీవిత ఖైదు పడింది. పని మనిషిపై అత్యాచార కేసులో బెంగళూరు ప్రజా ప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం దోషిగా తేల్చిన సంగతి తెలిసిందే. ఈ కేసులో శనివారం శిక్షను ఖరారు చేసింది. ప్రజ్వల్‌కు జీవిత ఖైదుతో పాటు రూ. 5 లక్షలు జరిమానాను కోర్టు విధించింది. అలాగే.. బాధితురాలికి రూ.7 లక్షలు చెల్లించాలని ఆదేశించింది. అత్యాచారం చేసి బెదిరించాడని గతేడాది మహిళ ఫిర్యాదు చేసింది. 26 మంది సాక్షులను విచారించిన కోర్టు తీర్పు వెల్లడించింది. ప్రజ్వల్ రేవణ్ణ మాజీ ప్రధాని దేవగౌడ మనవడు. మాజీ మంత్రి రేవణ్ణ తనయుడు. 2019లో హసన్ నుంచి జేడీఎస్ తరఫున లోక్‌సభ ఎంపీగా నెగ్గారు. కిందటి ఏడాది లోక్‌సభ ఎన్నికల ముందు వెలుగు చూసిన హసన్ సెక్స్ స్కాండల్ దేశవ్యాప్తంగా దుమారం రేపింది. 2021 కోవిడ్ లాక్‌డౌన్ సమయంలో తన ఫామ్‌హౌజ్‌లో పని చేసే మహిళపై(48) మూడుసార్లు



అత్యాచారానికి పాల్పడ్డాడని, ఆ ఘాతుకాన్ని వీడియో తీసి ఆమెను బెదిరించాడన్నది ఈ కేసు. ప్రజ్వల్ రేవణ్ణ.. మాజీ ప్రధాని దేవగౌడ మనవడు. మాజీ మంత్రి హెచ్‌డీ రేవణ్ణ తనయుడు. 2015లో జేడీఎస్‌లో చేరి.. 2019 ఎన్నికల్లో హసన్ నియోజకవర్గం నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యాడు. ఆ దఫా పార్లమెంట్‌లో.. మూడో అత్యంత పిన్నవయసున్న ఎంపీగా ఘనత సాధించాడు. అయితే 2023లో అఫిడవిట్‌లో లోపాల కారణంగా(రూ.24 కోట్ల లెక్కను చూపించకపోవడం) కర్ణాటక హైకోర్టు ఆయన ఎంపీ ఎన్నికల చెల్లదంటూ తీర్పు ఇచ్చింది. లైంగిక దాడి కేసు నేపథ్యంలో జేడీఎస్ ఆయన్ని సస్పెండ్ చేసింది. పని మనిషిపై అత్యాచారం ఘటన మాత్రమే కాదు.. ప్రజ్వల్‌పై అశ్లీల వీడియోల కేసులు నమోదు అయ్యాయి. 2024 లోక్‌సభ ఎన్నికల తర్వాత ఆ వీడియోలు వెలుగులోకి రావడం కలకలం రేపింది. హసన్‌లోని ఫామ్‌హౌజ్ నుంచి 2,900 వీడియోలు ఉన్న పెన్‌డ్రైవ్‌ను పోలీసులు స్వాధీనం చేసుకోవడం తీవ్రకలకలం రేపింది. ఇందుకుగానూ ప్రజ్వల్‌పై మూడు కేసులు నమోదు కాగా.. వాటిని సీఐడీ ఆధ్వర్యంలో సిట్ విచారణ జరుపుతోంది. ఇందులో స్వయంగా ప్రజ్వల్ చాలావరకు వీడియోలను చిత్రీకరించినట్లు అభియోగాల్లో దర్యాప్తు అధికారులు పేర్కొనడం గమనార్హం.

# నేను రాజును కాను.. కావాలనుకోవడం లేదు..

కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ శనివారం యాన్యువల్ లీగల్ కాన్‌క్లేవ్‌లో పాల్గొన్నారు. రాహుల్ ప్రసంగం సభలో ఆయన మద్దతుదారులు నినదించారు. 'ఇస్ దేశ్ కా రాజా కైసా హై.. రాహుల్ గాంధీ జైసా హై' అని పలువురు నినదించగా దానికి రాహుల్ గాంధీ స్పందిస్తూ.. తాను రాజును కాదని.. కావాలని అనుకోవడం లేదన్నారు. అయినా పలువురు అలాగే నినాదాలు చేశారు. తాను రాజుగా మారాలని కూడా కోరుకోవడం లేదని.. తాను రాజును వ్యతిరేకిస్తున్నానని.. నేను ఆ భావనకు కూడా వ్యతిరేకినన్నారు. రాహుల్ గాంధీ గతంలో ప్రధానిని ఉద్దేశించి 'రాజు'గా అభివర్ణిస్తూ ప్రజల గొంతుక వినడం లేదంటూ ఆరోపించారు.

'రాజ్యాంగ సవాళ్లు : దృక్కోణాలు, మార్గాలు' అనే థీమ్ వనివారం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో లీగల్ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘంపై మరోసారి విమర్శలు గుప్పించారు. దేశంలో ఎన్నికల వ్యవస్థ ఇప్పటికే చచ్చిపోయిందని మండిపడ్డారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని.. దాదాపు 70 నుంచి వంద స్థానాల్లో రిగ్గింగ్ జరిగి ఉండవచ్చన్నారు.



ఒకవేళ 15 సీట్లలోనే రిగ్గింగ్ జరిగి ఉంటే మోదీకి ప్రధానిగా అవకాశమే లభించేది కాదన్నారు. స్వల్ప మెజారిటీతో మోదీ ప్రధాని పీఠాన్ని అలంకరించారన్న విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలన్నారు. ఇంకా తక్కువగా సీట్లు వచ్చి ఉంటే ఆయన ప్రధాని పీఠం వరకు వెళ్లేవారు కాదన్నారు. కర్ణాటక రాష్ట్రంలోని ఒక అసెంబ్లీ స్థానంలో ఉన్న ఓటర్ల ఫొటోలు, పేర్లను తమ పార్టీ తనిఖీ చేయగా మొత్తం 6.5 లక్షల ఓటర్లలోని 1.5 లక్షలలో ఓటర్లు నకిలీయేనని తేలిందని రాహుల్ తెలిపారు. ఈ సమాచారాన్ని కాంగ్రెస్ విడుదల చేశాక ఎన్నికల వ్యవస్థలో ప్రకంపనలు రావడాన్ని అందరూ చూస్తారన్నారు. ఆటం బాంబులా కుదిపేస్తుందన్న ఆయన.. రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన కేంద్ర ఎన్నికల సంఘం కొందరి హస్తాల్లోకి వెళ్లిపోయిందని, దాని ఉనికే ప్రశ్నార్థకంగా మారిందని విమర్శించారు. గతంలో తగిన సాక్ష్యాధారాలు లేక ఈ అంశంపై మాట్లాడలేకపోయేవాడినన్నారు. తమ చేతలో ప్రస్తుతం వందశాతం సాక్ష్యాలు ఉన్నాయని.. అదే ధీమాతో ప్రస్తుతం మాట్లాడుతున్నానన్నారు. తాను లోక్‌సభ ఎన్నికల రిగ్గింగ్‌కు సంబంధించిన ఆధారాలను చూపిస్తే, కొందరు సంభ్రమాశ్చర్యాలకు గురవుతున్నారని.. అదెలా సాధ్యమైందని ప్రశ్నిస్తున్నారన్నారు. కానీ, అది సాధ్యమేనని.. నిజంగానే జరుగుతోందన్నారు. 2014 నుంచే తనకు అనుమానంగా ఉందన్నారు. అప్పటి గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల విషయంలోనూ సందేహాలు ఉన్నాయన్నారు. పూర్తిగా మెజారిటీతో కొందరికి వచ్చినా ఏకపక్ష విజయాలు తనలో అనుమానాలు పెంచాయన్నారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లోనైతే కాంగ్రెస్‌కు ఒక్క లోక్‌సభ సీటు రాలేదని.. ఆయా ఆ ఫలితాలు తనను ఆశ్చర్యపరిచాయన్నారు.

# ఆ అణుబాంబును పేల్చనివ్వండి

ఇంటర్నెట్‌డెస్క్: ఎన్నికల సంఘం, భాజపాపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన తీవ్రవ్యాఖ్యలపై రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పందించారు. ఆ అణుబాంబును పేల్చనివ్వండని వ్యాఖ్యానించారు. "తనవద్ద అణుబాంబు ఉందని రాహుల్ గాంధీ అన్నారు. అయితే ఆయన దానిని వెంటనే పేల్చాలి. అది పేలేటప్పుడు దానివల్ల తనకు హాని కలగకుండా చూసుకోవాలి. గతంలో భూకంపం అంటూ హెచ్చరికలు చేశారు. కానీ తర్వాత అది తుస్సుమంది" అని కౌంటర్ ఇచ్చారు. రాజ్యాంగబద్ధమైన సంస్థ (ఎన్నికల సంఘాన్ని ఉద్దేశించి)పై ఇలాంటి ప్రకటనలు చేయడం ప్రతిపక్ష నేతకు తగదని మండిపడ్డారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ చేపట్టిన సంగతి తెలిసిందే. అనంతరం ముసాయిదా ఓటరు జాబితాను ఈసీ నేడు విడుదల చేసింది. అయితే, ఈ ప్రక్రియను ముందు నుంచీ వ్యతిరేకిస్తోన్న కాంగ్రెస్ ఎంపీ



రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "రాష్ట్ర స్థాయి నుంచి ఓట్ల చౌర్యం జరుగుతోందని మేం ఎప్పటినుంచో అనుమానిస్తున్నాం. మధ్యప్రదేశ్, మహారాష్ట్రతో పాటు లోక్‌సభలో ఎన్నికల్లోనూ అక్రమాలు జరిగాయి. ఓటరు సవరణ చేపట్టి కోట్లాది మంది కొత్త ఓటర్లను అదనంగా చేరుస్తున్నారు. దీనిపై మరింత లోతుగా అధ్యయనం చేస్తే.. ఈసీ గురించి బయటపడింది. ఆరు నెలల పాటు మేం సొంతంగా దర్యాప్తు జరిపి ఆటం బాంబు లాంటి ఆధారాలను గుర్తించాం. ఆ బాంబు పేలిన రోజు ఎన్నికల సంఘం దాక్కోవడానికి అవకాశమే ఉండదు" అని కాంగ్రెస్ ఎంపీ ఆరోపించారు. మరో సందర్భంలో దేశంలో ఎన్నికల వ్యవస్థ పూర్తిగా కూలిపోయిందని రాహుల్ అన్నారు. ఎన్నికల్లో భారత ప్రధాని నరేంద్ర మోదీ చాలా తక్కువ మెజారిటీతో మూడోసారి ప్రధానిగా గెలుపొందారని అన్నారు. మరో 15 సీట్లు రాకపోయుంటే మోదీ ప్రధాని కాకపోయేవారని పేర్కొన్నారు. భాజపాకు ప్రయోజనం చేకూర్చడానికి ఎన్నికల సంఘం ఓట్ల దొంగతనంలో పాలుపంచుకుందని ఆరోపించారు. 2014 నుంచి ఏదో తప్పు జరుగుతోందని తనకు అనిపిస్తోందని.. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల పైనా అనుమానాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు.

## 8 పెళ్లిళ్లు పూర్తి... 9 మ్యారేజ్ బ్రేక్

**ముంబై :** పెళ్లికాని దనవంతులే ఆమె టార్గెట్, మ్యాట్రిమోనీ, షాదీడాట్‌కామ్ వంటి వెబ్‌సైట్ల నుంచి ధనికులైన పెళ్లికాని వ్యక్తుల వివరాలు సేకరించి వాళ్లకు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో రిక్వెస్ట్‌లు పెట్టి వారితో పరిచయం పెంచుకుంటుంది. అలా వాళ్లతో మెల్లగా మాటలు కలిపి తన మాయలోకి దించుతుంది. కొన్ని సమస్యల కారణంగా తన భర్తలో విడాకులు తీసుకోవాల్సి వచ్చిందని, తన కు ఒక బిడ్డ ఉందని చెప్పి వాళ్లకు మానసికంగా దగ్గరవుతుంది. ఇలానే వాళ్లను ప్రేమలోకి దించి దాన్ని పెళ్లి వరకు తీసుకెళ్తుంది. ఇలానే దాదాపు 8 మందిని పెళ్లాడింది. తొమ్మిదో పెళ్లి కోసం సిద్ధమవుతూ పోలీసులకు చిక్కింది. ఈ ఘటన మహారాష్ట్రలోని నాగ్‌పుర్‌లో వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగ్‌పూర్‌కు చెందిన సమీరా ఫాతిమా అనే ఈ మహిళ మొదట్లో ఉపాధ్యాయినిగా పనిచేస్తూ జీవనం సాగించేది. ఈజీ మనీ ఫాస్ట్ లైఫ్‌కు అలవాటు పడిన ఈమే సులభంగా ఎక్కువ డబ్బులు సంపాదించేందుకు ఈ అక్రమ మార్గాలను ఎంచుకుంది. అనుకున్న ప్రకారం పెళ్లికాని ధనవంతులకు వలవేసి వాళ్లను పెళ్లి చేసుకొని కొన్ని రోజులు కాపురం చేశాక.. పథకం ప్రకారం తనకు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తుంది. అందుకు పెళ్లి చేసుకున్న వ్యక్తులు నిరాకరిస్తే వాళ్లను బెదిరించేందుకు ఈమెకు ఒక గ్యాంగ్ కూడా ఉంది. ఇలా ఇప్పటి వరకు సుమారు 8 మందిని పెళ్లాడి వాళ్ల నుంచి డబ్బులు కాజేసింది.అయితే ఇలా మోసపోయిన ఆమె మాజీ భర్త ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సదురు మహిళ తన నుంచి రూ.50లక్షలు బెదిరించి బలవంతంగా వసూలు చేసినట్టు ఫిర్యాదులో పేర్కొన్నాడు. బాధితుడి ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసుల దర్యాప్తులో ఆమె అసలు భాగోతం బయటపడింది. దీంతో ఈ గత జులై 29వ తేదీన ఆమెను పోలీసులు అరెస్ట్ చేశారు.

## ప్రపంచ వృద్ధిలో భారత్ వాటా...

**లక్నో :** భారత ఆర్థిక వ్యవస్థ 'చచ్చిపోయింది' (డెడ్ ఎకానమీ) అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన తీవ్ర విమర్శలపై ప్రధాని నరేంద్ర మోదీ గట్టిగా బదులిచ్చారు. భారత్ త్వరలోనే ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరించబోతోందని, విమర్శలకు గణాంకాలే సమాధానం చెబుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం భారత, అంతర్జాతీయ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి.ఇటీవల ట్రినిడాడ్ అండ్ టొబాగో పర్యటనలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రధాని మోదీ ఈ విషయంపై స్పందించారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలిచిందని ఆయన స్పష్టం చేశారు. "భారత్ సాధిస్తున్న వృద్ధి, ప్రగతి ఫలాలు దేశంలోని నిరుపేదలకు, అట్టడుగు వర్గాలకు సైతం అందుతున్నాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు దీనికి నిదర్శనం" అని మోదీ పేర్కొన్నారు.ప్రధాని మోదీ వ్యాఖ్యలకు అంతర్జాతీయ ఆర్థిక సంస్థల నివేదికలు కూడా బలం చేకూరుస్తున్నాయి. ప్రముఖ సంస్థ మోర్గాన్ స్టాన్లీ 2025లో విడుదల చేసిన నివేదిక ప్రకారం, 2028 నాటికి భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని అంచనా వేసింది. గతంలో ఘనా వంటి దేశాల్లో పర్యటించినప్పుడు కూడా మోదీ ఇదే విషయాన్ని ప్రస్తావించారు. ప్రపంచ వృద్ధిలో భారత్ వాటా దాదాపు 16 శాతంగా ఉందని, స్టార్టప్ వ్యవస్థలో ప్రపంచంలోనే మూడో స్థానంలో నిలిచిందని ఆయన గుర్తుచేశారు. యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) వంటి డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలు కేవలం భారత్‌లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా విప్లవాత్మక మార్పులు తెచ్చాయని వివరించారు. ఆత్మనిర్భర్ భారత్, దేశీయ తయారీకి ప్రోత్సాహకాలు, డిజిటల్ మౌలిక వసతుల బలోపేతం వంటి ప్రభుత్వ విధానాలు ఈ ఆర్థిక ప్రగతికి పునాదులు వేశాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు. జర్మనీ, జపాన్ వంటి దేశాలను అధిగమించి భారత్ ముందుకు సాగుతున్న తరుణంలో ట్రంప్ వంటి విమర్శకులకు ప్రధాని మోదీ గణాంకాలతోనే సమాధానం ఇచ్చారు.ఖ

## మహాదేవుని ఆశీస్సులతో 'పహల్గామ్'పై ప్రతీకారం

**వారణాసి:** 'ఆ మహాదేవుని ఆశీస్సులతో పహల్గామ్ దాడిపై ప్రతీకారం తీర్చుకున్నాం. ఆపరేషన్ సిందూర్ విజయాన్ని మహాశివుని పాదాలకు అంకితమిస్తున్నాను' అని ప్రధాని మోదీ వారణాసి పర్యటనలో పేర్కొన్నారు. మౌలిక సదుపాయాలు, విద్య, ఆరోగ్య సంరక్షణ, పర్యాటకం,



పట్టణాభివృద్ధి, సాంస్కృతిక వారసత్వం తదితర కీలక రంగాల విస్తరణకు ఉద్దేశించిన ప్రాజెక్టులను యూపీలోని వారణాసిలో ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ప్రారంభించారు. శనివారం ఉదయం 11 గంటలకు ప్రదాని మోదీ వారణాసిలో అడుగుపెట్టారు. అనంతరం దాదాపు రూ.2,200 కోట్ల విలువైన అనేక అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ 'ఆపరేషన్ సిందూర్ తర్వాత మొదటిసారి కాశీకి వచ్చాను. ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్‌లో ఉగ్రదాడిలో 26 మంది అమాయకులు దారుణంగా హత్యకు గురయ్యారు. బాధిత కుటుంబాల వేదన నా హృదయాన్ని ద్రవింపజేసింది. బాధిత కుటుంబాలకు ఈ దుఃఖాన్ని తట్టుకునే శక్తిని ప్రసాదించాలని నేను కాశీ విశ్వనాథుణ్ణి ప్రార్థించాను' అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాని.. కిసాన్ సమ్మాన్ నిధి 20వ వాయిదాను 9.7 కోట్ల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి జమ చేశారు. దాదాపు రూ.2200 కోట్ల విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. అంతకు ముందు ఉత్తరప్రదేశ్ చేరుకున్న ప్రధాని మోదీని సీఎం యోగి ఆదిత్యనాథ్ సత్కరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ పదవిలో ఉంటూ వారణాసిని 51వ సారి సందర్శించారు. ఆయన నగరంలో దాదాపు మూడు గంటల పాటు ఉండనున్నారు. కిసాన్ నిధిని ప్రదాని మోదీ వారణాసి నుండి రైతులకు పంపిణీ చేయడం ఇది రెండవసారి. ఈరోజు ప్రధాని మోదీ రామ్‌కుండ్, మందాకిని, శంకుల్ధార, ఇతర ప్రాంతాలతో సహా వివిధ కుండ్‌లలో నీటి శుద్ధి, నిర్వహణ పనులకు పునాది రాయి వేయనున్నారు. జల్ జీవన్ మిషన్ కింద 47 గ్రామీణ తాగునీటి పథకాలను ప్రారంభించనున్నారు. 'కాశీ సంసద్ ప్రతియోగిత' కింద స్కెచింగ్ పోటీ, పెయింటింగ్ పోటీ, ఫోటోగ్రఫీ పోటీ పోటీల కోసం రూపొందించిన రిజిస్ట్రేషన్ పోర్టల్‌ను కూడా ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. పండిట్ మదన్ మోహన్ మాలవ్య క్యాన్సర్ సెంటర్, హెూమి భాభా క్యాన్సర్ హాస్పిటల్‌లో రోబోటిక్ సర్జరీ సెంటర్‌లకు ప్రధాని శంకుస్థాపనలు చేయనున్నారు. ప్రధాని మోదీ ఈ పర్యటనకు ముందు ట్విట్టర్‌లో 'ఆగస్టు 2వ తేదీ కాశీలోని నా కుటుంబ సభ్యులకు చాలా ప్రత్యేకమైన రోజు. రేపు ఉదయం 11 గంటలకు, విద్య, ఆరోగ్యం, క్రీడలు, పర్యాటకం, కనెక్టివిటీకి సంబంధించిన పలు ప్రాజెక్టులను ప్రారంభించనున్నాను. అలాగే పీఎం పీఎం కిసాన్ పథకం 20వ విడత నిధులను విడుదల చేయనున్నాను' అని పేర్కొన్నారు.

## అమర్‌నాథ్ యాత్ర నిలిపివేత..

రుతుపవనాల ప్రభావంతో దేశవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. జమ్ము కశ్మీర్‌లోనూ కుండపోత వర్షాలతో పలు నదులు పొంగి పొర్లుతున్నాయి. పలుచోట్ల కొండచరియలు విరిగిపడుతున్నాయి. ఈ వర్షాలకు అమర్‌నాథ్ యాత్రకు తాత్కాలిక బ్రేక్ పడింది. కశ్మీర్ అంతటా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా అమర్‌నాథ్ యాత్రను ఆగస్టు 3 వరకూ నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. యాత్రికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు కశ్మీర్ డివిజనల్ కమిషనర్ విజయ్ కుమార్ బిధురి శుక్రవారం ప్రకటించారు. పహల్గాం, బల్తాల్ ఉంగా భక్తులను అనుమతించట్లేదని వెల్లడించారు. భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారికి నిర్వహణ అవసరం కావడంతో ఆ మార్గాన్ని మూసివేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ఏడాది జులై 2న ప్రారంభమైన ఈ యాత్ర 38 రోజులపాటు సాగనుంది. ఆగస్టు 9న శ్రావణ పూర్ణిమ రోజున ముగియనుంది. యాత్ర ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకూ 4.10 లక్షల మంది మంచు లింగాన్ని దర్శించుకున్నట్లు అధికారులు ప్రకటించారు. ఈ ఏడాది దాదాపు 5 లక్షల మందికిపైగా భక్తులు మంచు లింగాన్ని దర్శించుకోనున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

సామాన్యుడి అస్త్రం
తెలుగు దినపత్రిక

# రాహుల్‌ని ప్రధానిగా చేసి చూపిస్తాం

-మొదటిపేజీ తరువాయి

కృషి చేశారు. దేశం కోసం ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ అమరులయ్యారు. యూపీఏ-1 సమయంలో సోనియాగాంధీ ప్రధాని కావాలని అందరూ కోరారు. కానీ, ప్రధాని పదవిని ఆమె త్యాగం చేశారు

**రాహుల్ కోరుకుంటే 2009లోనే ప్రధాని అయ్యేవారు**

2004లోనే రాహుల్‌గాంధీ కేంద్ర మంత్రి అయ్యేవారు. ఆయన కోరుకుంటే 2009లోనే ప్రధాని అయ్యేవారు. కానీ ప్రధాని, కేంద్ర మంత్రి పదవులు పార్టీ సీనియర్ నేతలకు ఇచ్చారు. కార్యకర్తగానే ప్రజల కోసం రాహుల్‌గాంధీ పనిచేశారు. సామాజిక న్యాయం కోసం 25 ఏళ్లుగా పోరాడుతున్నారు. మరోవైపు నరేంద్ర మోదీ 25 ఏళ్లుగా కుర్చీ వదలట్లేదు. 2001లో సీఎం అయినప్పటి నుంచి ఆయన కుర్చీలోనే ఉన్నారు. భాజపా సంఘ్ పరివార్ మోదీని తప్పించేందుకు ప్రయత్నించింది. కానీ అందుకు ఆయన రాజీ పడలేదు. 75 ఏళ్లు దాటిన వ్యక్తులు కుర్చీ వీడాలని మోహన్ భాగవత్ చెప్పారు. కానీ 75 ఏళ్లు దాటినా.. మోదీ అందుకు సిద్ధంగా లేదు. ఇదే నిబంధనతో అద్వాణీ, మనోహర్ జోషిని తప్పించారు. మోదీని సీఎం పదవి నుంచి తప్పించేందుకు గతంలో వాజ్‌పేయీ, ప్రధాని పదవి నుంచి తప్పించేందుకు మోహన్ భాగవత్ ప్రయత్నించారు. ఆయన్ను తప్పించడం వారి వల్ల కాలేదు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో మోదీకి వ్యతిరేకంగా రాహుల్‌గాంధీ పోరాడతారు. భాజపాకు 150 సీట్లు దాటకుండా చూస్తాం" అని రేవంత్‌రెడ్డి తెలిపారు

రాహూల్‌ని ప్రధానిగా చేసి చూపిస్తాం

రాహుల్ గాంధీ గారిని భారత ప్రధాని చేయాలన్న లక్ష్యంతో, ఈ దేశాన్ని సామాజిక న్యాయ మార్గంలో నడిపించాలన్న సంకల్పంతో, మేమంతా సిద్ధంగా ఉన్నామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రారంభమైన పార్టీ కాంగ్రెస్? ఈరోజు ఈ దేశంలో ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఇతర అన్ని రాజకీయ పార్టీలు దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాతే ప్రారంభమయ్యాయన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి ప్రారంభమైన పార్టీ. ఈ దేశానికి స్వాతంత్ర్యం అందించిన పార్టీ కాంగ్రెస్. ఇతర రాజకీయ పార్టీలలా కాదు. ఇతర రాజకీయ పార్టీలు ఎన్నికలొస్తే పోటీ చేయడం, గెలిస్తే పదవిలో కూర్చోవడం, ఓడిపోతే ఇంట్లో కూర్చోవడం అలవాటైపోయిందన్నారు. బీజేపీ నుంచి మొదలుకొని చాలా విపక్ష పార్టీలు ఇలాగే వ్యవహరిస్తున్నాయి. ఓడిపోయాక ప్రజల మధ్యకు రావడం లేదు?. గెలిచినప్పుడే కనిపిస్తున్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం నిత్యం ప్రజల మధ్య ఉండి, ప్రజల కోసం పని చేసే రాజకీయ పార్టీగా నిలుస్తోందన్నారు. ఈ రోజు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారతీయ జనతా పార్టీ రిజర్వేషన్లు రద్దు చేయాలనే ప్రయత్నం చేస్తోంది. గత 11 ఏళ్లుగా సామాజిక న్యాయం గురించి కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం ఆలోచించలేదన్నారు. కొందరు బీజేపీ నాయకులు తరచూ మాట్లాడుతుంటారు. "కాంగ్రెస్ పార్టీ చేసిందేమిటి?" నేను ఈ బీజేపీ నాయకులకు గుర్తు చేయాలనుకుంటున్నా? కాంగ్రెస్ పార్టీ పోరాటం ద్వారానే 41 కోట్ల భారతీయుల స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. దేశం ఒకప్పుడు ఉగ్రవాద ప్రమాదాల్లో చిక్కినప్పుడు, పక్కనున్న పాకిస్తాన్ నుండి ముప్పు వచ్చినప్పుడు, ఇందిరా గాంధీ ధైర్యంగా యుద్ధాన్ని ప్రకటించారన్నారు. పాకిస్తాన్‌ను ఓడించి, ఆ దేశాన్ని రెండు భాగాలుగా విడదీసి, ఆ యుద్ధాన్ని జయించి, కాళీమాత గౌరవాన్ని నిలబెట్టారు. మూడోసారి ఉగ్రవాదుల చేతిలో దేశం ప్రమాదంలో ఉన్నప్పుడు, రాజీవ్ గాంధీ గారు తన ప్రాణాలను త్యాగం చేసి, దేశాన్ని రక్షించారన్నారు. అయినా కూడా "గాంధీ కుటుంబం దేశం కోసం ఏం చేసింది?" అన్న ప్రశ్నను ఎప్పుడూ లేపుతూనే ఉంటారని విమర్శించారు. ఈ దేశం కోసం మహాత్మా గాంధీ గారు, ఇందిరా గాంధీ గారు, రాజీవ్ గాంధీ గారు ప్రాణత్యాగం చేశారు. ప్రధాని పదవిని త్యాగం చేసి ఆర్థిక నిపుణుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ గారిని భారత ప్రధాని చేయడం ద్వారా ప్రపంచంలోనే శక్తివంతమైన దేశంగా భారత్ ఎదగడంలో సహకారాన్ని సోనియా అందించారన్నారు. తర్వాత రాష్ట్రపతి పదవిని చేపట్టే అవకాశం వచ్చినప్పటికీ సోనియా గాంధీ గారు దాన్నీ తిరస్కరించారు. , రాహుల్ గాంధీ గారి గురించి బీజేపీ నాయకులు ఎన్నో మాటలు మాట్లాడుతున్నారు. కానీ ఆయన చేసిన త్యాగం వాళ్లకు అర్థం కాదన్నారు. రాహుల్ గాంధీ కావాలనుకుంటే 2009 లోనే కేంద్ర మంత్రి అయి ఉండేవారు. ప్రధాని కూడా అయి ఉండేవారు. కానీ వారు ఆ పదవులకు దూరంగా ఉన్నారన్నారు. ఆ అవకాశాన్ని పార్టీ పెద్దలకి ఇచ్చి, తాను మాత్రం కేవలం ఒక కార్యకర్తగా ప్రజల కోసం పనిచేస్తున్నారు.

**పదవిని వదలడానికి సిద్ధంగా లేని మోదీ**

నరేంద్ర మోదీ ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి ఈ రోజు వరకూ, బీజేపీ నేతలు, ఆర్‌ఎస్‌ఎస్ కుటుంబం కూడా పదవి నుంచి మోదీ ని తప్పించడానికి ప్రయత్నాలు జరిగాయి. కానీ మోదీ గారు పదవిని వదలడానికి ఏ సందర్భంలోనూ సిద్ధంగా లేరన్నారు. రెండు నెలల క్రితం నేను మోహన్ భగవత్ ..75 ఏళ్లు దాటిన వారు రిటైర్ కావాలన్నారు. మోదీ మాత్రం తన పదవిని వదిలి కొత్తవారికి అవకాశం ఇవ్వడానికి సిద్ధంగా లేరన్నారు. మోదీ ని గద్దె దించడమే రాహుల్ గాంధీ లక్ష్యం. ఇది రాబోయే ఎన్నికల్లో జరగబోతోందన్నారు. సంఘ్ కుటుంబం చేయలేకపోయిన పనిని, అటల్ బిహారీ వాజ్‌పేయి చేయలేకపోయిన పనిని, రాహుల్ గాంధీ చేసి చూపిస్తారన్నారు రాహుల్ గాంధీ నేతృత్వంలో రాబోయే ఎన్నికల్లో బీజేపీకి 150 సీట్లు దాటకుండా తగిన గుణపాఠం చెప్పే బాధ్యతను మేము తీసుకుంటామని ప్రకటించారు.

# రైతును రారాజును చేయడమే మోదీ లక్ష్యం!!

-మొదటిపేజీ తరువాయి



కనీస మద్దతు ధర అందించేందుకు రూ.16 లక్షల 35 వేల కోట్లు ఖర్చు చేసిన మోదీ సర్కార్.కిసాన్ సమ్మాన్ నిధి పేరుతో రైతుల ఖాతాల్లో రూ.3 లక్షల 69 వేల 561 కోట్లు జమ..టెన్త్ బాగా చదివి ఉత్తీర్ణులయ్యే విద్యార్థులకు స్కూటీ ఇచ్చేందుకు యత్నిస్తాసైకిళ్ల పంపిణీకి దేశవ్యాప్త ప్రచారం లభిస్తోంది. దేశంలోని ఎంపీలంతా సైకిళ్ల పంపిణీ గురించి వాకబు చేస్తున్నారుప్రభుత్వ స్కూళ్ల బలోపేతానికి మరింత కృషి చేస్తా. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్. చొప్పదండిలో పదో తరగతి విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ, కిసాన్ సమ్మాన్ నిధి కార్యక్రమాల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి.ఎద్దు ఏడ్చిన వ్యవసాయం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడిన చరిత్ర లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. దీనిని దృష్టిలో ఉంచుకుని గత 11 ఏళ్లలో రైతుల సంక్షేమం, వ్యవసాయం, అనుబంధ రంగాలకు దాదాపు రూ.71 లక్షల కోట్లు ఖర్చు చేసిన ఘనత మోదీ సర్కార్ కే దక్కిందన్నారు. రైతును రారాజు చేయడమే లక్ష్యంగా నరేంద్రమోదీ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు. అందులో భాగంగానే కిసాన్ సమ్మాన్ నిధి పేరిట గత 11 ఏళ్లలో దేశవ్యాప్తంగా 9 కోట్ల 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.3.89 లక్షల కోట్లను జమ చేసినట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రములో ఇప్పటివరకు 30 లక్షల 80 వేల మందికిపైగా రైతుల ఖాతాల్లో రూ.13 వేల కోట్లు జమ చేసినట్లు వివరించారు. ప్రధానమంత్రి కిసాన్ ఉత్సవ్ దివస్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కిసాన్ ఉత్సవ్ దివస్ కార్యక్రమంలో భాగంగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని వారణాసి నుంచిప్రధాని నరేంద్రమోదీ చేసిన ప్రసంగాన్ని వర్చువల్ గా బండి సంజయ్ తిలకించారు. అనంతరం మోదీ బటన్ నొక్కి20వ విడత కిసాన్ సమ్మాన్ నిధులను దేశవ్యాప్తంగా 9.7 కోట్ల మంది రైతుల ఖాతాల్లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడారు.కరీంనగర్ జిల్లాలో లక్షా 81 వేల 305 మంది రైతుల ఖాతాల్లో రూ.36 కోట్ల 26 లక్షల 10 వేలను.. ఒక్క చొప్పదండి మండలంలోనే 4 వేల 612 మంది రైతుల అకౌంట్లలో రూ.92 లక్షల 24 వేలను జమ చేసినట్లు పేర్కొన్నారు. ఈరోజు కాశీ విశ్వనాథుడి ప్రసాదంగా కిసాన్ సమ్మాన్ నిధి సొమ్మును రైతులకు అందజేయడం గొప్ప కార్యక్రమం. ప్రపంచంలోనే ఇంత పెద్ద గొప్ప స్కీం మరొకటి లేదు. దళారులు, పైరవీలతో పనిలేకుండా నేరుగా ఏటా రూ.6 వేలను మూడు విడతల్లో రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు పేర్కొన్నారు. తొలిసారి 2019 ఫిబ్రవరిలో ఈ మహోత్తర కార్యక్రమాన్ని ప్రారంభించామని.. అప్పటినుంచి ఇప్పటివరకు ఇబ్బందులు ఎదురైనా క్రమం తప్పకుండా రైతుల ఖాతాల్లో కిసాన్ సమ్మాన్ నిధులను జమ చేస్తున్నట్లు వివరించారు. ఐదేళ్లలో 19వ విడతలుగా ఈ స్కీం కింద రూ.3 లక్షల 69 వేల 561 కోట్లను రైతుల అకౌంట్లలో జమ చేశామని.. 20వ విడత కింద ఈరోజు మరో 20 వేల 834 కోట్ల రూపాయలను 9 కోట్ల 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు తెలిపారు. గత 19 దఫాలుగా ఒక్క తెలంగాణ రైతాంగానికి 13 వేల 8 కోట్ల 29 లక్షల రూపాయలను వారి ఖాతాల్లో జమ చేశామన్నారు. ఈరోజు మరో రూ.620 కోట్లను జమ చేస్తుండటం సంతోషంగా ఉందన్నారు. ఎన్నికలు, ఓట్లతో సంబంధం లేకుండా రైతుల సంక్షేమం కోసం పనిచేస్తున్నామని అన్నారు. రష్యా ,ఉక్రెయిన్ యుద్ధాలు, ఆర్థిక సంక్షోభాల కారణంగాఅంతర్జాతీయ మార్కెట్లలో యూరియా ధరలు పెరిగినా.. మన దేశ రైతులపై భారం పడకుండా మోడీ ప్రభుత్వం తక్కువ ధరలకే ఎరువులు పంపిణీ చేస్తుందని గుర్తు చేశారు.ఎరువుల సబ్సిడీ పేరుతో ఒక్కో ఎకరాకు 18 వేల చొప్పున.. 5 ఎకరాలున్న రైతుకు ఒక్క సీజన్ కే 90 వేల రూపాయలు ఆదా అవుతున్నాయని పేర్కొన్నారు పంటలకు మద్దతు ధర అంది స్తున్నాం.మోదీ ప్రభుత్వం 11ఏళ్లలో వడ్లు, గోధుమలుసహా రైతులు పండించే పంటలన్నింటికీ కనీస మద్దతు ధర అందించేందుకు16 లక్షల 35 వేల కోట్లకు పైగా నిధులను ఖర్చు చేసింది. ఒక్క మన రాష్ట్రంలోనే వడ్ల కొనుగోలు కోసం లక్షన్నర కోట్ల రూపాయలకు పైగా మోదీ ప్రభుత్వం ఖర్చు చేసింది. యూపీఏ హయాంలో క్వింటాలు వడ్లకు కనీస మద్దతు ధర 1310 రూపాయలుంటే, మోదీ పాలనలో నేడు 2300 రూపాయలకు పైగా ఇస్తున్నామని కేంద్రమంత్రి పేర్కొన్నారు.ఈ సందర్భంగా కేంద్రమంత్రిని పలువురు సన్మానించారు అనంతరం పలువురు విద్యార్థులు కేంద్రమంత్రికి రాఖీలు కట్టారు.

# స్పాంజ్ పార్కుల ఆవశ్యకత..

**వరంగల్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో వరద నీరు వృథాగా పోకుండా అధికారులు చర్యలు చేపట్టారు. ముఖ్యంగా గ్రేటర్ వరంగల్ పరిధిలోని అధికారులు వరదల నియంత్రణకు స్పాంజ్ పార్కులు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లోని ముంపు సమస్య అధికంగా ఉండటంతో.. రహదారులు, లోతట్టు ప్రాంతాల్లోని వర్షపు నీటిని ఒడిసి పట్టేందుకు ఈ పార్కులను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రతిపాదనలు పంపినట్లు సీడీఎంఏ టీకే. శ్రీదేవి ఆదేశించారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో.. వరద నీరు వృథాగా పోకుండా అధికారులు కీలక చర్యలు చేపడుతున్నారు. ముఖ్యంగా గ్రేటర్ వరంగల్ పరిధిలోని అధికారులు వరదల నియంత్రణకు 'స్పాంజ్ పార్కులను' ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో ముంపు సమస్య ఎక్కువగా ఉన్నందున, రహదారులు, లోతట్టు ప్రాంతాల్లోని వర్షపు నీటిని భూమిలోకి ఇంకించడానికి ఈ పార్కులను ఏర్పాటు చేస్తున్నట్లు సీడీఎంఏ టీకే. శ్రీదేవి ఆదేశాలు జారీ చేశారు.స్పాంజ్ పార్కులు అనే ఆలోచన చెన్నై నగరం నుంచి ప్రేరణ పొందింది. సుమారు 11 ఏళ్ల క్రితం చెన్నై నగరాన్ని వరదలు తీవ్రంగా ముంచెత్తాయి. రహదారులు, కాలనీలు, విమానాశ్రయం పూర్తిగా నీట మునిగి ఐదు, ఆరు రోజుల పాటు జనజీవనం స్తంభించింది. ఈ అనుభవం నుంచి పాఠాలు నేర్చుకొని, వరద ముంపును తగ్గించడానికి చెన్నైలో 57 స్పాంజ్ పార్కులను ప్రతిపాదించగా, ప్రస్తుతం 21 పార్కులు నిర్మాణ దశలో ఉన్నాయి.స్పాంజ్ పార్కులు అనేక ప్రయోజనాలను అందిస్తాయి.. వాటిలో వర్షపు నీటిని నిల్వ చేయడం ద్వారా వరదల తీవ్రతను గణనీయంగా తగ్గిస్తాయి. ఈ పార్కులలో నిల్వ ఉన్న నీరు భూమిలోకి ఇంకి, భూగర్భ జలాల మట్టాన్ని పెంచుతుంది, తద్వారా వేసవిలో ఎదురయ్యే నీటి ఎద్దడిని అధిగమించవచ్చు. ఈ పార్కులను పచ్చదనంతో నిండిన ప్రాంతాలుగా అభివృద్ధి చేయవచ్చు.. ఇది నగరంలో పచ్చదనాన్ని పెంచడానికి దోహదపడుతుంది. అంతే కాకుండా.. ఈ పార్కుల నిర్మాణం తక్కువ ఖర్చుతో కూడుకున్నది.. కానీ ఎక్కువ ప్రయోజనాలను అందిస్తుంది. గ్రేటర్ వరంగల్ పరిధిలో 45 లోతట్టు ప్రాంతాలు.. అలాగే వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో 25 ప్రధాన రహదారులకు తరచుగా వరద ముంపు సమస్య ఉంది. ఇలాంటి ప్రాంతాల్లోనే స్పాంజ్ పార్కులు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ సంచాలకురాలు ఆదేశించారు. వరంగల్, హనుమకొండలోని కొన్ని కీలక ప్రాంతాలు, ఇక్కడ స్పాంజ్ పార్కులను ఏర్పాటు చేయాలని ఇంజినీర్లు సూచిస్తున్నారు. కాజీపేట ఎన్ఐటీ, హనుమకొండ వడ్డేపల్లి సెంటర్, అదాలత్ సెంటర్, నక్కలగుట్ట, కేయూసీ కూడలి, హనుమకొండ చౌరస్తా, అలంకార్, వరంగల్‌లో ములుగురోడ్, ఎంజీఎం సెంటర్, కాశీబుగ్గ, వరంగల్ అండర్‌బ్రిడ్జి, హంటర్‌రోడ్, పాపయ్యపేట వంటి ప్రాంతాల్లో వీటిని నిర్మించున్నట్లు తెలుస్తోంది. నక్కలగుట్ట సర్కిల్ కార్యాలయ ఆవరణలో ఇప్పటికే స్పాంజ్ పార్కు తరహాలో భారీ ఇంకుడు గుంత నిర్మాణం జరుగుతోంది. ఇది 9/5 అడుగుల పొడవు, 6/4 అడుగుల వెడల్పుతో 228 క్యూబిక్ మీటర్ల లోతు ఉంటుంది. ఇలాగే హసన్‌పర్తి, చింతగట్టు, టేకులగూడెం, తరాలపల్లి విలీన గ్రామాల్లో కూడా ఇలాంటి ప్రాజెక్టులు మొదలయ్యాయి. ఈ నమూనాను అనుసరించి, వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో స్పాంజ్ పార్కుల ఏర్పాటుకు తగిన స్థలాలను గుర్తించాలని కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు. ఈ చర్యలతో వర్షాకాలంలో ప్రజలకు వరద కష్టాలు తీరుతాయని అధికారులు ఆశిస్తున్నారు.




## 50 ట్రిప్స్.. జీరో రిజల్ట్స్..!

-మొదటిపేజీ తరువాయి

తట్టుకుని పండించిన పంటలకు మార్కెట్లో మద్దతు ధర లేదు.. రైతులు పొలాల్లో జల్లడానికి యూరియా లేదు.. సాగునీళ్లు రావు.. తాగునీళ్లు లేవు.. కాళేశ్వరం ఎత్తిపోతల మరమ్మతు పనులు జరగకుండా అడ్డుకుంటూ తెలంగాణకు ద్రోహం చేస్తున్నామన్న సోయి లేదు. బనకచర్ల నిర్మాణంతో తెలంగాణ శాశ్వతంగా నష్టపోతుందన్న ఆలోచన లేదు అని రేవంత్ రెడ్డిపై కేటీఆర్ మండిపడ్డారు.

రెండు లక్షల ఉద్యోగాల ఊసు లేదు.. జాబ్ క్యాలెండర్ల జాడ లేదు. రుణమాఫీ కాలేదు %-% రైతు భరోసా రాలేదు. తులం బంగారం ఊసు లేదు.. రూ.4 వేల ఫించన్ జాడ లేదు. గురుకులాల గోడు పట్టదు %-% గురుకుల విద్యార్థుల ఆకలి కేకలు వినపడడం లేదు. కానీ రేవంత్ రెడ్డి 3 రోజుల్లో 3 ఫ్లైట్‌లు ఎక్కుతున్నాడు.. దిగుతున్నాడు. "ఒక్కసారి కాదు.. రెండు సార్లు కాదు.. 50 సార్లకు చేరిన హస్తిన యాత్ర. కానీ తెచ్చింది ఏమీ లేదు! శుష్కప్రియాలు.. శూన్య హస్తాలు. అయిననూ పోయి రావలె హస్తినకు అని పేర్కొంటూ రేవంత్‌పై కేటీఆర్ ధ్వజమెత్తారు. కానీ ఢిల్లీ యాత్రలతో మన రాష్ట్రానికి వచ్చిందేమిటి?? నో ప్రాజెక్ట్, నో ఫండింగ్, నో ప్యాకేజీ.. దానికి బదులు దక్కింది మాత్రం%ొ% ఫోటో షూట్లు, వీడియోలు. విందు రాజకీయాలు! అని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని పాలించే ముఖ్యమంత్రి కావాలి. ఢిల్లీకి యాత్రలు చేసే టూరిస్ట్ సీఎం కాదు! అని కేటీఆర్ ఘాటుగా వ్యాఖ్యానించారు.

## పార్లమెంట్ సాక్షిగా తప్పుడు లెక్కలు చెప్పడం శోచనీయం

**హైదరాబాద్ :** పార్లమెంట్ సాక్షిగా యూరియా సరఫరాపై తప్పుడు లెక్కలు చెప్పడం శోచనీయమని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రాష్ట్రానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించి, పార్లమెంట్ లో మాత్రం 20.20 లక్షల మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందని చెప్పడం వలన రాష్ట్ర రైతులు అయోమయానికి గురయ్యే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో యూరియా పరిస్థితులపై కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ సహాయమంత్రి అనుప్రియ పటేల్ కి కేంద్ర రసాయనాలు మరియు ఎరువుల విభాగం రాష్ట్రానికి కేటాయించిన ఎరువుల లేఖను జతపరిచి మంత్రి తుమ్మల లేఖ రాశారు. ఖరీఫ్ 2025 కోసం రాష్ట్రానికి కేవలం 9.80 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కేటాయించిందని, కేటాయించిన దానిలో కూడా నెలవారి సరఫరా చేయాల్సిన దానికంటే తక్కువగా సరఫరా చేయడం వలన రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని లేఖలో పేర్కొన్నారు. ఎప్రిల్ నుండి జులై వరకు కేటాయింపుల ప్రకారం 6.60 లక్షల మెట్రిక్ టన్నుల సరఫరా చేయాల్సి ఉండగా, కేంద్రం 4.36 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేసిందని, దీంతో రాష్ట్రంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ లో కూడా ఈ పరిస్థితులు ఉన్నాయని గుర్తుచేశారు. యూరియా కొరతపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జెపి నడ్డాకి లేఖలు కూడా రాయడం జరిగిందని లేఖలో పేర్కొన్నారు. పార్లమెంట్ లాంటి వేదికలలోకూడా తప్పుడు లెక్కలు సమర్పించడం రాష్ట్రాల ప్రయోజనాలను దెబ్బతీస్తుందని, జులై మాసం వరకు కేటాయింపుల ప్రకారం సరఫరా కాని 2.24 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కలుపుకొని, ఆగస్టు నెలకు కేటాయించిన యూరియాను త్వరగా సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రి లేఖలో కోరారు.

## చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

-మొదటిపేజీ తరువాయి

మరో దశాబ్ద కాలంలో తెలంగాణ క్రీడల్లో ప్రపంచ స్థాయికి ఎదిగేలా ప్రభుత్వం నిరంతరంగా కృషి చేస్తుందని మంత్రి తెలిపారు. సాయంత్రం జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడల్లో రాష్ట్రాన్ని అగ్రగ్రామిగా తయారుచేసే సంకల్పంతో రూపొందించిన క్రీడా పాలసీని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. స్పోర్ట్స్ కాంక్లేవ్‌లో ఈ పాలసీపై చర్చించారు. పుల్లెల గోపీచంద్, గగన్ నారంగ్, అభినవ్ బింద్రా, అంజు బాబీ జార్జ్ తదితరులు క్రీడా పాలసీపై కీలక చర్చల్లో, ప్యానెల్ డిస్కషన్స్‌లో పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

చదువుతో పాటే క్రీడల్లో పిల్లల్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతోనే స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఒలింపిక్ పతకాలే లక్ష్యంగా తెలంగాణ క్రీడా పాలసీ ఉందన్నారు. క్రీడా విధానం లేకే యువత డ్రగ్స్ తీసుకుని పెడధోరణి పడుతున్నారని అన్నారు. యువత చదువుల్లోనే కాకుండా క్రీడల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. భారత్ బలమైన క్రీడావేదిక కావాలన్న సీఎం అందులో ప్రధానంగా తెలంగాణ ఉండాలన్నారు.

1956 ఒలింపిక్స్ క్రీడల్లో ఫుట్?బాల్‌లో 9 మంది హైదరాబాదీలేనని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ఒలింపిక్స్?లో 140 కోట్ల జనాభా ఉన్న దేశంలో ఒక్క బంగారు పతకం కూడా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో నూతన విధానం పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని వివరించారు. 2026లో ఖేలో ఇండియా నిర్వహించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఆ పోటీలు నిర్వహించడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

"ఈ రోజు మా ప్రభుత్వ విధానం స్పష్టం. చదువుల్లోనే కాదు క్రీడలలో రాణిస్తే తప్పకుండా ప్రభుత్వం మిమ్మల్ని తీర్చిదిద్దుతుంది. మీకు అండగా నిలుస్తుంది. ఒక స్పష్టమైన క్రీడా విధానాన్ని స్పోర్ట్స్? యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకాడమీలను ప్రోత్సహించాలని మొన్న జరిగిన ఒలింపిక్స్ గేమ్స్ చూసిన తర్వాత స్పష్టంగా నిర్ణయించుకున్నా. దేశంలో నూతన విధానం ప్రవేశపెట్టాలి. దేశం అభివృద్ధి చెందాలి. ఒక బలమైన ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్న ఈ దేశం ఒక బలమైన క్రీడలకు వేదిక కావాలి అని మా ప్రభుత్వం ఆలోచన చేసింది. అందుకే మా విజన్? డాక్యుమెంట్‌లో స్పోర్ట్స్? పాలసీని కూడా ఒక చాప్టర్‌గా పెట్టాం"- రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి

నూతన క్రీడా పాలసీ తీసుకురావాలి

2026లో ఖేలో ఇండియా పోటీలు హైదరాబాద్‌లో నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని ఇప్పటికే కేంద్రానికి విజ్ఞప్తి చేశామని తెలిపారు. ఆర్థిక శక్తిగా ఎదుగుతున్న భారత్‌ను క్రీడల్లోనూ కేంద్రం కూడా నూతన క్రీడా పాలసీ తీసుకురావాలని రేవంత్‌రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఫిఫా వంటి ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ ఫెడరేషన్లు, ప్రముఖ కార్పొరేట్ సంస్థలతో పాటు స్పోర్ట్స్ ఎక్స్‌పర్ట్స్‌తో కీలక అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది.

## బీటెక్ రెండేళ్లు చదివాక బయటికి వెళ్లే అవకాశం

**హైదరాబాద్ :** బీటెక్ కోర్సులు, సిలబస్ నవీకరణకు సంబంధించిన జేఎన్‌టీయూ రెగ్యులేషన్-25 ముసాయిదా సిద్ధం అయింది. ఈ సంవత్సరం సిలబస్‌లో మార్పులు, కోర్సు అమరిక (స్ట్రక్చర్)పై ఇప్పటికే బీవోఎస్ (బోర్డ్ ఆఫ్ స్టడీస్) సమావేశాలు ముగిసిన విషయం తెలిసిందే.కాలేజీల ప్రిన్సిపాళ్ల నుంచి సూచనలు, సలహాలు : యూనివర్సిటీ అధికారులు, గుర్తింపు పొందిన కాలేజీల ప్రతినిధులతో పాటు ఐఐటీ, ఎన్ఐటీ, వివిధ పరిశ్రమల నిపుణుల సూచనల మేరకు వర్సిటీ అకడమిక్ అండ్ ప్లానింగ్ (డీఏపీ) అధికారులు గురువారం ముసాయిదాను సిద్ధం చేశారు. ఉపకులపతి టి.కిషన్‌కుమార్ రెడ్డి ఆమోదం మేరకు డీఏపీ డైరెక్టర్ వి.కామాక్షి ప్రసాద్ దీన్ని డీఏపీ వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తీసుకుని వచ్చారు. ఈ ముసాయిదాపై కాలేజీల ప్రిన్సిపాళ్ల నుంచి సూచనలు, సలహాలకు శనివారం రాత్రి వరకు అవకాశం అచ్చారు. అనంతరం ఆర్-25 తుది నివేదిక తయారవుతుంది.ఇప్పటివరకు నాలుగు సంవత్సరాల బీటెక్ కోర్సులో 160 క్రెడిట్లు ఉండేవి. ప్రతి స్టూడెంట్?కు తప్పనిసరిగా 160 రావాల్సిందే. అప్పుడే యూజీ పట్టా వస్తోంది. దీనిలో మార్పు చేస్తూ మొత్తం క్రెడిట్లను 164కు పెంచుతూ అందులో 4 క్రెడిట్లకు మినహాయింపును ఇచ్చారు. అంటే 164లో 160 క్రెడిట్లు వస్తే పట్టా సాధించవచ్చు.పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ద్వితీయ, తృతీయ ఏడాదిలో ఉండే 4 నైపుణ్యాభివృద్ధి శిక్షణ సబ్జెక్టులకు ఒక్కోదానికి ఒక క్రెడిట్ ఇస్తారు.బీటెక్ రెండు సంవత్సరాలు చదివిన తరువాత కోర్సు నుంచి బయటికి వెళ్లాలని అనుకుంటే అవకాశం కల్పిస్తూ, రెండు సంవత్సరాలకు డిప్లొమా సర్టిఫికెట్ ఇస్తారు. తరువాత స్టూడెంట్? బీటెక్‌లో తిరిగి చేరాలని అనుకుంటే మొదట ప్రవేశించిన సంవత్సరం నుంచి ఎనిమిది సంవత్సరాలలోపు ఎప్పుడైనా మూడో ఏడాది నుంచి ఇంజినీరింగ్ కోర్సును పూర్తి చేసే అవకాశం కల్పించారు.

# పడకేసిన ప్రజాపాలన ప్రభుత్వం

## స్థానిక ప్రజల ప్రాణాలు పోతున్న పట్టించుకోని పినపాక స్థానిక శాసనసభ్యుడు

**అశ్వాపురం, ఆగస్టు 02 సామాన్యుడి అస్త్రం:**



ఈ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ ఆధ్వర్యంలో మండల ప్రజానికం,వ్యాపారవక్తకులుతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు 20 నెలలు కావచ్చిన పినపాక నియోజకవర్గంలో ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉంది అని మండిపడ్డారు. గౌరవ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వంలో ఆనాటి ప్రభుత్వ విప్ పినపాక మాజీ శాసనసభ్యుడు రేగా కాంతారావు దూర దృష్టితో స్థానిక ప్రజలు అదేవిధంగా మారుమూల ప్రాంతాలలో ఉన్నటువంటి గిరిజన ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా అనేక హై లెవల్ బ్రిడ్జిలు,బీటి రోడ్లు ప్రజలకు అందజేసి ఎంతో మంది ప్రజల ప్రాణాలను కాపాడిన ఘనత మాజీ శాసనసభ్యుడు రేగా కాంతారావు దురదృష్టవశాత్తు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడానికి కాంగ్రెస్ నాయకులు చెప్పిన అనేక అబద్ధపు ప్రచారాలను ప్రజలు నమ్మి అధికారం ఇవ్వడంతో రాష్ట్రంలో కానీ పినపాక నియోజకవర్గం ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉండటం చాలా దురదృష్టకరం అశ్వాపురం మండల కేంద్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేపించి శంకుస్థాపనలు చేయించి పనులు, నిర్మాణలు, ప్రధాన రహదారి, రోడ్డు విస్తరణ మరియు సెంట్రల్ లైటింగ్ కోసం రోడ్డుకు ఇరువైపులా రోడ్డుని తొవ్వి వదిలేసిన కాంట్రాక్టర్లు అసలే వర్షాకాలం వాహనాల రాకపోకలతో గుంతలు పడి కంకర తేలిన రోడ్డుపై ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. చాలా రోజులుగా రోడ్డు మరమ్మతు దశలోనే ఉండడంతో వాహనదారులు ప్రమాదాల బారినపడుతున్నారు. తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రజలను పట్టించుకోకుండా స్థానిక శాసన సభ్యుడు పాయం వెంకటేశ్వర్లు ఏం పట్టనట్టుగా పైపైన తిరుగుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరు చేపిచ్చిన పనులకు మళ్లీ కొబ్బరికాయలు కొడుతూ ఫోటోలకు ఫోజులు ఇవ్వడమే జరుగుతుంది. నియోజకవర్గంలో ప్రజా పాలన అని చెప్పుకుంటూ తిరుగుతూ ప్రజాపాలన కాకుండా కమిషన్ల పాలన చేయడం చాలా బాధాకరం మండల కేంద్రంలో వ్యాపారస్తులు మరియు ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యాన్ని స్థానిక శాసనసభ్యుడు %ు% అధికారులు దృష్టిలో పెట్టుకొని ఇకనైనా మొద్దు నిద్రలో నుంచి బయటికి వచ్చి ఎటువంటి ప్రాణనష్టం, ఆస్తి నష్టం కలగకుండా ముందస్తుగా చర్యలు చేపట్టి సెంట్రల్ లైటింగ్ మరియు రోడ్డు విస్తీర్ణాన్ని అతి త్వరలో పూర్తి చేసి ప్రజలకు అందించాలని డిమాండ్ చేస్తున్నాము. అదేవిధంగా 6 గ్యారంటీల పేర్లతో అబద్ధపు హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన ప్రభుత్వం అర్హులైన ప్రజలందరికీ పథకాలు అందే విధంగా పాలన నడిపించాలని లేనియెడల బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన ఎల్లవేళలా ఉంటుందని హెచ్చరిస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,కందుల కృష్ణార్జునరావు,ఈదర సత్యనారాయణ, సూది రెడ్డి గోపిరెడ్డి,నియోజకవర్గం ఎస్సి అధ్యక్షుడు వెన్న అశోక్ కుమార్,నక్కనబోయేన పాపారావు, భూక్యా చందు లాల్,సున్నం రాంబాబు,కంసాని సత్యనారాయణ,చుంచు రామ్మూర్తి,పిట్టా శీను,నజీర్ సోను,బొర్రా శ్రీను,చల్ల రాజేష్,తదితర నాయకులు యువజన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నియోజకవర్గానికి తాగునీరు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే!

**గజ్వేల్ తాగునీటి పథకానికి రూ 210 కోట్లు మంజూరీ చేసిన సీఎం రేవంత్ రెడ్డి**

**తప్పుడు మాటలతో ప్రజలను నమ్మించి గొంతు కోస్తున్న బిఆర్ఎస్**

**అభివృద్ధికి అట్టడుగున నిలిచిన పేదల సంక్షేమమే ఇందిరమ్మ పాలన లక్ష్యం**

**ప్రజల సొమ్ముతో... ఎర్రవల్లి ఫాంహౌజ్ లో జల్సాలు చేస్తున్న కెసిఆర్**

**సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి**




గజ్వేల్ నియోజకవర్గానికి తాగునీరు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. శనివారం కోమటిబండ మిషన్ భగీరథ తాగునీటి పథకం వద్ద సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పాలాభిషేకం చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అభివృద్ధికి అట్టడుగుని నిలిచిన పేదల సంక్షేమం తమ లక్ష్యం కాగా, ఇందిరమ్మ పాలనతో పేదలు సంతోషంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా గజ్వేల్ ప్రజల తాగునీటి కష్టాలను దృష్టిలో పెట్టుకొని అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గోదావరి సుజల స్రవంతి పథకాన్ని చేపట్టగా, ఆ నీటిని మళ్లించి దానిని తన గొప్పగా చెప్పుకొని కేసీఆర్ ప్రచార ఆర్భాటం చేసినట్లు ఎద్దేవా చేశారు. అయితే సీఎం రేవంత్ రెడ్డి అధికారం చేపట్టగానే జీఓ 433 ద్వారా రూ 210 కోట్లు కేటాయించి గజ్వేల్ తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చేసినట్లు తెలిపారు. దీంతో పూర్తిస్థాయిలో తాగునీటి పథకం నీటి సరఫరా పనులు పూర్తిచేసి నేటి నుండి పంపింగ్ ప్రారంభించినట్లు తెలిపారు. ఇంతకాలం మల్లన్న సాగర్ నీటిని హరీష్ రావు సిద్ధిపేటకు తరలించుకు పోగా, ఆయనకు కొమ్ముకాస్తున్న కొందరు తాబేదార్లు ఇక్కడి ప్రజలను అభివృద్ధి పేరిట తప్పుదోవ పట్టిస్తున్నట్లు ఆరోపించారు. తాగునీరు, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాల కల్పనలో కాంగ్రెస్ ముందుండి పరిష్కరిస్తుండగా, కెసిఆర్ మాత్రం తనకు కమిషన్లు వచ్చే పనులు చేపట్టి రూ వేలకోట్లు దండుకున్నట్లు విమర్శించారు. ఇంకా గజ్వేల్ కు పట్టిన శని వీడకుండా ప్రజల సొమ్ముతో కెసిఆర్ జల్సాలు చేస్తూ రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. గజ్వేల్ ప్రతినిధిగా ఇక్కడి ప్రజలు నమ్మి ఓటేస్తే చిన్నచిన్న సమస్యలు కూడా పరిష్కరించకుండా, కెసిఆర్ తాను చేసిన అవినీతి, అక్రమాల బాగోతం నుండి బయటపడేందుకు ప్రతినిత్యం కేటీఆర్, హరీష్ రావులతో దొంగ చాటు సమావేశాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా గజ్వేల్ ప్రజలు వాస్తవాలు గ్రహించాలని, అభివృద్ధి పేరిట రూ కోట్లు దోచుకున్న బిఆర్ఎస్ నేతలను గ్రామాల్లో నిలదీయాలని వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విజయ మోహన్, వైస్ చైర్మన్లు సర్దార్ ఖాన్, ప్రభాకర్ గుప్త, నాచగిరి ఆలయ కమిటీ చైర్మన్ రవీందర్ గుప్త, నియోజకవర్గ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, తూప్రాన్ మున్సిపల్ మాజీ చైర్మన్ కృష్ణ, గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష, కార్యదర్శులు మొనగారి రాజు, రాములు గౌడ్, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, కనకయ్య సుఖేందర్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు కర్ణకర్ రెడ్డి, నర్సింహారెడ్డి, యాదయ్య, డాక్టర్ వహీద్, నర్సాగౌడ్, సీనియర్ నాయకులు కుంట్ల లక్ష్మారెడ్డి గాడిపల్లి శ్రీను, గుంటూకు శీను, కొండల్ రెడ్డి, జంగం రమేష్ గౌడ్, దప్పు గణేష్, అజ్గర్, జహీర్, జహంగీర్, శివులు తదితరులు పాల్గొన్నారు

## రిటైర్డ్ ఎంఈవో దంపతులకు భద్రాచల రామయ్య తలంబ్రాలు

**1కోటి 20లక్షల రామనామాలు లిఖించిన రిటైర్డ్ ఎంఈవో దంపతులు**

**భక్తిలో వీరి సేవ అమోఘం: రామకోటి రామరాజు**



భద్రాచల రాములవారి కళ్యాన ముత్యాల తలంబ్రాలు, కళ్యాన శేషవస్త్రాలను శనివారం నాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ కు చెందిన రిటైర్డ్ ఎంఈవో యెలగందుల సుకేందర్ లక్ష్మీ దంపతులకు తలంబ్రాల పవిత్రత తెలియజేసి అందజేసి ఆశీర్వాచనాలు అందించారు శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవాసంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 20 సంవత్సరాలనుండి 1కోటి 20లక్షల రామనామాలు లిఖించి రామకోటి సంస్థకు అందించి భక్తిని చాటుకున్న గొప్ప భక్తులని కొనియాడారు. వీరి ఆధ్యాత్మిక సేవ అమోఘం అని, ఎంతో మంది దంపతులకు వీరు ఆదర్శంగా నిలిచారన్నారు. రామకోటి సంస్థకు ఆదర్శ దంపతులుగా నిలిచారన్నారు. భద్రాచల కల్యానానికి గోటి తలంబ్రాలు అందించి, ఇప్పుడు కళ్యాన తలంబ్రాలు అందజేస్తున్నామన్నారు. భద్రాచల తలంబ్రాలు కొన్నైనా మన ఇంటిలో ఉంటే శ్రీరామరక్ష అన్నారు.

## స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలి

## సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి పిలుపు.



**సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక అనకాపల్లి జిల్లా పరవాడ :**

మండలం కేంద్రం అయినా పరవాడలో శనివారం సినిమా హాల్ జంక్షన్ లో దుకాణదారులకు, గృహనియోగదారులతో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యుత్ స్మార్ట్ మీటర్లు గృహాలకి బిగించవద్దని డిమాండ్ చేశారు. ఇప్పటికే బిగించిన స్మార్ట్ మీటర్ల వలన భారీగావిద్యుత్ బిల్లులు రావడం దుర్మార్గమన్నారు. వెంటనే విద్యుత్ మీటర్లను తొలగించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని ప్రజలకు గని శెట్టి పిలుపునిచ్చారు. వేసిన విద్యుత్ బిల్లును రద్దు చేయాలని స్మార్ట్ మీటర్లను తొలగించాలని గృహాలకు కూడా విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించే విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం విద్యుత్ మీటర్లను రద్దు చేస్తామని విద్యుత్ బిల్లులు ఉండవని వాగ్దానం చేసి స్మార్ట్ మీటర్లను ధ్వంసం చేయాలని పిలుపునిచ్చిన నారా లోకేష్ నేడు విద్యుత్ బిల్లులను భారీగా పెంచడం భారీగా బిల్లులు వేయడం దుర్మార్గమన్నారు. విద్యుత్ సర్దుబాటు చార్జీలను రద్దు చేయాలని, ట్రూ ఆఫ్ చార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు, స్మార్ట్ మీటర్లు బిగించవద్దని ప్రజలపై విద్యుత్ బారాలు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గోరుపుటి శ్రీను, వాసు రెడ్డి బాపు నాయుడు, కొల్లి అప్పారావు, జెర్రిపోతుల నూక అప్పారావు, తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ కాంగ్రెస్ జనహిత పాదయాత్ర - శ్రమదానం



తెలంగాణ పీసీసీ అధ్యక్షులు (ఎమ్మెల్సీ) మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ "జనహిత" పాదయాత్ర మొదటి విడత మూడో రోజు కార్యక్రమంలో భాగంగా జోగిపేట నెహ్రూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి గారు. ఈ సందర్భంగా వారు కళాశాలలో పరిశుభ్రత పనుల్లో స్వయంగా పాలుపంచుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి దామోదర రాజ నర్సింహ, ఎమ్మెల్యే సంజీవ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. శ్రమదానం ద్వారా ప్రజల్లో సేవాభావం పెంపొందించాలన్నదే లక్ష్యమని నేతలు తెలిపారు.

జనగామ,ఆగస్టు 02 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక

## గణేష్ జ్ఞాపకార్థం సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం


**జనగామ**



జనగామ పట్టణానికి చెందిన కావడ్ దేవి గణేష్ జ్ఞాపకార్థం సందర్భంగా వారి తల్లితండ్రులు అనిత అజయ్ జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పసరమడ్లలోని అతిథి స్వగృహం చిన్న పిల్లల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం మరియు అరటిపండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించి తన కుమారుడిని స్మరించుకోవడం జరిగింది జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణి కుమార్ మరియు ముఖ్య సలహా దారులు వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ ఈరోజు గణేష్ జ్ఞాపకార్థం సందర్భంగా అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన తన తల్లితండ్రులు అనిత అజయ్ కి అమ్మ ఫౌండేషన్ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క టీమ్ సభ్యులకు పేరుపేరున ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ టీమ్ సభ్యులు మద్దెల కార్తిక్,మహమ్మద్ అఫ్రోజ్,మహమ్మద్ యాకూబ్, ఓంకార్,రాకేష్,గునిగంటి శివ,మరియు తదితరులు పాల్గొన్నారు

## కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్‌కు జన్మదిన శుభాకాంక్షలు

**జనగామ,ఆగస్టు 02 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక**



జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ జన్మదినం పురస్కరించుకొని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ (టీజేయు) జనగామ జిల్లా అధ్యక్షుడు భూస రమేష్ ఆధ్వర్యంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ కలెక్టర్ కు శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ప్రధాన కార్యదర్శి మంచి కట్ల రాజేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం రమేష్ యాదవ్ కోశాధికారి నవీన్ చారి సహాయ కార్యదర్శి అఫ్రోజ్ కిషన్ మరియు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు

# తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి జలాభిషేకం

**గజ్వేల్ నియోజకవర్గ ప్రజలకు శాశ్వతంగా మంచినీటి సమస్యను తీర్చిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి జలాభిషేకం**

**రేపటినుండి గజ్వేల్ నియోజకవర్గం ప్రాంత ప్రజలకు ప్రతి ఇంటికి నల్ల ద్వారా పుష్కలంగా గోదావరి శుద్ధ జలాలు**

**వంటేరు ప్రతాప్ రెడ్డి గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్**



1410 కోట్లు ఖర్చుపెట్టి మల్లన్న సాగర్ నుండి మంగోల్ వద్ద ప్రపంచంలోనే అతిపెద్ద ఫిల్టర్ బెడ్ నిర్మాణం చేసి కోమటి బండి వరకు 15 కిలోమీటర్ల పైప్ లైన్ వేసి గజ్వేల్ నియోజకవర్గం మరియు దుబ్బాక నియోజకవర్గలకు శాశ్వతంగా మంచినీటి సమస్యను దూరం చేసిన తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి ఈరోజు గజ్వేల్ ప్రజల పక్షాన గజ్వేల్ ఆడబిడ్డల పక్షాన ప్రత్యేకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతూ జలాభిషేకం చేయడం జరిగిందని తెలిపారు నియోజకవర్గ ప్రజలకు ఈరోజు ఒక శుభ పరిణామం ఈరోజు ఒక మంచి రోజు అన్నారు గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో గజ్వేల్ నియోజకవర్గ ప్రజలకు శాశ్వత మంచినీటి సమస్యను దూరం చేసిన నాయకుడు కేసీఆర్ అన్నారు గతంలోని కేసీఆర్ ప్రభుత్వం దాదాపు 1210 కోట్ల రూపాయలతో మల్లన్న సాగర్ నుండి కోమటిబండ వరకు మిషన్ భగీరథ పనులు పూర్తిచేసి ప్రజలకు త్రాగునీరు అందిస్తే అక్కడక్కడ మిగిలిపోయిన చిన్న చిన్న పనులు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడిచి కాలయాపన చేసి నెల రోజులుగా ప్రజలకు త్రాగునీటి అందించక చిన్న చిన్న పనులు చేయలేని చేతగాని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని మండిపడ్డారు గత 75 ఉమ్మడి కాంగ్రెస్ ఆంధ్ర పాలనలో తెలంగాణ రాష్ట్రం త్రాగునీటి కోసం నలిగిపోయిందన్నారు గత ప్రభుత్వాల హయాంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కనీసం మంచినీటి సమస్యను లేకపోయారని గత ప్రభుత్వాలపై మండిపడ్డారు ఉమ్మడి పాలనలో గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో త్రాగునీటి కోసం దశాబ్దాల తరబడి ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మంచినీళ్లు అందించని దుస్థితిలో ఉండేవన్నారు గతంలో మంచినీళ్ల కోసం నానా కష్టాలు పడేవారని తెలిపారు. ముఖ్యంగా ఎండాకాలం వస్తే చాలు మహిళలు ఖాళీ బిందెలతో బోర్లు, బావుల వద్దకు, ట్యాంకర్ల మహిళలు లైన్లో కడుతూ మంచినీళ్ల కోసం ఇబ్బందులు పడే వారన్నారు పంచాయతీలు, మహిళలు మంచినీళ్ల కోసం ఖాళీ బిందెలతో మున్సిపల్ కార్యాలయంలో,గ్రామ పంచాయతీల వద్ద, రోడ్లపై కూర్చొని రాస్తారోకలు ధర్నాలు చేసేవారాని గుర్తు చేశారు చాలీచాలని నీటి కోసం ప్రజలు మహిళలు రాత్రింబవళ్లు నిద్రమాని ఖాళీ బిందెలతో నిరీక్షించే వారని తెలిపారు, మహిళలు ఖాళీ బిందెలతో కొట్టుకునేవారని బావుల నుండి,బోర్ల నుండి బిందెలు మోసి మోసి మహిళల భుజాలు కాయలు కాసేటివని తెలిపారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయిన తర్వాత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో శాశ్వతంగా మంచినీటి సమస్యను దూరం చేయాలని కంకణం కట్టుకొని ప్రజలకు హామీ ఇచ్చి కెసిఆర్ సారథ్యంలో భగీరథ పథకాన్ని రూపొందించి ప్రతి ఇంటింకీ గోదావరి శుద్ధ జలం అందించిన నాయకుడు కేసీఆర్ అన్నారు దశాబ్దాలుగా తాగునీటి కోసం నలిగిన జనం తెలంగాణ ఏర్పడ్డాక కేసీఆర్ హయాంలో కెసిఆర్ గారి మానస పుత్రిక మిషన్ భగీరథ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఇంటికి నల్లా ద్వారా గోదావరి శుద్ధ జలం సరఫరా అవుతున్నాయని తెలిపారు మిషన్ భగీరథ ద్వారా సిద్దిపేట జిల్లా, జనగామ జిల్లా, యాదాద్రి భువన గిరి జిల్లా, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, హైదరాబాద్, వరంగల్ జిల్లా ప్రాంత ప్రజలకు శాశ్వతంగా త్రాగునీటి సమస్యను దూరం చేసిన మహా నాయకుడు కేసీఆర్ అన్నారు గోదావరి నుండి సముద్రంలో వృధాగా పోతున్న గోదావరి జలాలను కొట్టి కాళేశ్వరం ద్వారా కన్నెపల్లి వద్ద వెంటనే పంపులు ఓపెన్ చేసి గోదావరి జలాలను ఎల్లంపల్లి జలాశయానికి నీళ్లు తీసుకువచ్చి కేనాల్స్ ద్వారా కాలువల ద్వారా రంగనాయక సాగర్, మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్ లను నింపి ఎండిపోతున్న రైతుల పంట పొలాలకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు వర్షాలు లేక రైతులు పంటలు ఎక్కడ ఎండిపోతాయని మొగులుకు ముఖం పెట్టి వర్షాల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు గోదావూరి నదిలో పుష్కలంగా నీళ్లు ఉన్న గోదావరి నది పరవాలు తొక్కుతున్న రైతులపై కక్ష కట్టి మల్లన్న సాగర్ నుండి కొండపోచమ్మ సాగర్ నుండి హల్దీవాగులోకి కూడవెల్లి వాగులోకి సాగునీరు వదలక పోవడం చాలా దుర్మార్గమని మండిపడ్డారు గతంలోని కెసిఆర్ ప్రభుత్వం రైతాంగానికి సకాలంలోనే సాగునీరు అందించి రైతులను ఆదుకొని రైతులను రాజును చేస్తే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తూ రైతులకు వ్యతిరేకంగా ప్రజలకు వ్యతిరేకంగా పాలన కొనసాగిస్తుందని మండిపడ్డారు ప్రజలు రైతులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డిని తిట్టిపోస్తున్న జ్ఞానోదయం అవడం లేదని ఎద్దేవ చేశారు కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్సి రాజమౌళి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు పట్టణ అధ్యక్షుడు నమాజ్ మీరా కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ జెడ్పిటిసిలు మంగమ్మ రామచంద్రం, పంగ మల్లేశం, ఎంపీపీ పాండు, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హాజరత్ అలీ, మాజీ కౌన్సిలర్లు,మాజీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

# మొద్దు నిద్రలో మున్సిపాలిటీ అధికారులు

**మణుగూరు మున్సిపాలిటీలో రోజు రోజుకి 1/70 చట్టానికి విరుద్ధంగా భారీ బహుళ అంతస్థుల నిర్మాణాలు**

**భారీ వ్యాపార సముదాయ నిర్మాణాలు.. బహుళ అంతస్థుల నిర్మాణాలు నిలిపి చర్యలు తీసుకోండి**

**ఆదివాసీ సంక్షేమ పరిషత్ మణుగూరు మండల అధ్యక్షుడు సోలం హరి శంకర్**

**మణుగూరు, ఆగష్టు 02 సామాన్యుడి అస్త్రం:**

ది.02-08-2025 నాడు మణుగూరు మున్సిపాలిటీ కమిషనర్ కు ఆదివాసీ సంక్షేమ పరిషత్ సంఘం ద్వారా కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతం అయినా మణుగూరు మండల పరిధిలో మణుగూరు మున్సిపాలిటీ గలదు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రత్యేక ఆదివాసీ చట్టాలు అమలులో ఉంటాయి. ఈ ఆదివాసీ మూలంగానే మణుగూరు మున్సిపాలిటీ అనేది తాత్కాలిక మున్సిపాలిటీగా కొనసాగుతూ ఉంది. మణుగూరు మండలం ఏజెన్సీ ప్రాంతం ఇక్కడ 1/70 చట్టం అమల్లో ఉంది. కానీ మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో ప్రధాన రహదారితో పాటు వివిధ ఏరియాలలో 1/70 చట్టానికి విరుద్ధంగా విచ్చలవిడిగా కొంతమంది గిరిజనేతరులు బహుళ అంతస్థులు, భారీ వ్యాపార సముదయాలను నిర్మాణం చేస్తున్నారు కానీ మున్సిపాలిటీ అధికారులు ఇక్కడ ఆదివాసీ చట్టాలను గిరిజనేతరుల చుట్టాలుగా మార్చుతున్నారు. ఇటీవలి కాలంలో మా ఆదివాసీ సంక్షేమ పరిషత్ సంఘం ఆధ్వర్యంలో 2005 సమాచార హక్కు చట్టం ద్వారా మణుగూరు మున్సిపాలిటీలలో బహుళ అంతస్తులు నిర్మిస్తున్న వారికి ఏ ప్రాతిపదికిన అనుమతులు ఇస్తున్నారు మరియు ప్రభుత్వ ఉత్తర్వులు కానీ జీవో ఉన్న కానీ ఇవ్వగలరు అని మణుగూరు మున్సిపాలిటీ కార్యాలయం అధికారులను అడిగినచో మణుగూరు మున్సిపాలిటీ అధికార యంత్రాంగం ఇచ్చిన సమాధానం మణుగూరు మున్సిపాలిటీ ఏజెన్సీ ఏరియా వుంది. ఇక్కడ (1/70) చట్టం అమలో ఉంది ఇక్కడ ఎటు వంటి నిర్మాణాలకు అనుమతులు లేవు అని సమాధానం ఇచ్చినారు. మున్సిపాలిటీ అధికారులు బహుళ అంతస్థులకు బహుళ వ్యాపార సముదాయలకు అనుమతులు లేవు అంటున్నారు కానీ మణుగూరు మున్సిపాలిటీలో రోజు రోజుకి బహుళ అంతస్తులు నిర్మాణాలు భారీ వ్యాపార సముదాయలు ఎలా వెలుస్తున్నాయి. ఇది అధికారుల లోపమే. చట్టాన్ని అమలు చెయ్యడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారు అని అన్నారు. కావున వెంటనే బహుళ అంతస్థుల నిర్మాణాలపై సమందించిన అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకొవాలి అని మా ఆదివాసీ సంక్షేమ పరిషత్ ద్వారా మున్సిపాలిటీ కమిషనర్ని డిమాండ్ చెయ్యడం జరిగింది. 1/70 చట్టానికి విరుద్ధంగా నిర్మించిన బహుళ అంతస్థుల నిర్మాణాలపై బహుళ వ్యాపార సముదాయలపై తగిన చర్యలు తీసుకోని వీటిని నిర్మూలనా చెయ్యాలి అని మున్సిపాలిటీ కమిషనర్ని కోరడం కూడా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు వాగుబోయిన శ్రీను, జిల్లా మహిళనాయకురాలు చింతం చంద్రకళ, మణుగూరు ప్రధాన కార్యదర్శి మడి రమేష్ ఉపా అధ్యక్షుడు కొంద్రు నాగేందర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# విద్యార్థులకు మెటీరియల్స్ అందజేత

**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ :**

జమ్మికుంట లోని సాయి మానసిక దివ్యంగా విద్యార్థుల ప్రత్యేక పాఠశాలలో జమ్మికుంట రూప కంటి దావకాన ప్రముఖ కంటి వైద్యులు చిట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి 75వ జన్మదిన సందర్భంగా సాయి ఆశ్రమాన్ని సందర్శించారు. ఆశ్రమంలో గల దివ్యాంగ విద్యార్థులకు శిక్షణ ఇచ్చే ప్రత్యేక ఉపాధ్యాయులకు తదితర సిబ్బందికి ఒక అరగంట పాటు దివ్యాంగ విద్యార్థులు ఏ కారణాల చేత జన్మిస్తారు, జన్మించిన తర్వాత ఏం చేయాలి, వాళ్లకి ఎలాంటి శిక్షణ ఇవ్వాలి, అందులో తల్లిదండ్రుల పాత్ర, స్పెషల్ టీచర్స్ పాత్ర,,సైక్రియాటిస్ట్ పాత్ర,,ఫియోతెరపిస్ట్ పాత్ర, స్పీచ్ తెరపిస్ట్ పాత్ర, సమాజం యొక్కపాత్ర గురించి ఆశ్రమంలో గల సిబ్బందికి కూలంకషంగా, విపులంగా వివరించారు. డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి ని ఆశ్రమ సిబ్బంది శల్వాతో ఘనంగా సత్కరించారు. డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి కి హృదయపూర్వకంగా76వ జన్మదినోత్సవ శుభాకాంక్షలు మా పేరెంట్స్ కమిటీ తరపున తెలియజేస్తున్నామని పాఠశాల వ్యవస్థాపకులు శ్రీ సూత్రపు బుచ్చి రాములు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన ఆశ్రమానికి 25 వేల రూపాయల విలువగల ఎలక్ట్రికల్ సామాను,, నల్లాలు, ఫ్రెష్ డోర్స్,వెస్టన్ బేషన్స్, ఆశీర్వాద్ పైప్స్, తదితర వస్తువులను ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీ సూత్రపు బుచ్చి రాములుకి అందజేశారు.



## భారత జాతీయ పతాక రూపకర్తకు ఘన నివాళి

**అవాలతో అద్భుత చిత్రం వేసిన రామకోటి రామరాజు**




భారత జాతీయ పతాక రూపకర్త స్వాతంత్ర సమరయోధుడు శ్రీ పింగళి వెంకయ్య గారి చిత్రాన్ని అవాలతో అద్భుతంగా చిత్రించి రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ కు పట్టణానికి చెందిన శ్రీరామకోటి. భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ జెండా రూపకల్పనతో ప్రజల్లో దేశభక్తిని, జాతీయ భావాన్ని రగిలించి, తెలుగు వారి ఖ్యాతిని దేశవ్యాప్తంగా చాటరన్నారు. జాతీయోద్యమంలో కీలక పాత్ర వహించిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు పింగళి వెంకయ్య గారే అన్నారు.

## అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పథకం..



అల్లూరి సీతరామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలం ఇందుకూరుపేటలో శనివారం అనగా తేదీ: 02/08/2025లి అన్నదాత సుఖీభవ – పి.ఎం కిసాన్‌లి పథకంలో మొదటి విడత గా రూ .7000 రైతులు ఖాతాల్లో జమ చేయనున్నారు.. పీఎం నరేంద్ర మోడీ సభలో ప్రశాంగాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లైవ్ స్ట్రీమింగ్ లో వీక్షించగా. దేవీపట్నం మండల ఎంపీడీఓ సల్మాన్ రాజ్ మరియు రైతు కేంద్రం ఎం.ఏ.ఓ ప్రశాంతి అధ్యక్షతన. ఈ కార్యక్రమం యొక్క లైవ్ స్ట్రీమింగ్ మన ఇందుకూరుపేట రైతు సేవ కేంద్రం వద్ద లైవ్ టెలికాస్ట్ వీక్షించటం జరిగింది. ఈ కార్యక్రమానికి టీడీపీ మండల అధ్యక్షులు,సొసైటీ ఛైర్మెన్,మార్కెట్ యాడ్ సభ్యులు,మాజీ మండలం అధ్యక్షులు, మాజీ జెడ్.పి.టి.సి లు,మాజీ ఎం.పి.టి.సి లు,బీజేపీ ప్రధాన కార్యదర్శిలు నాయకులు,జనసేనపార్టీ మండల అధ్యక్షులు చారపు వెంకటరాయుడు, ఉపాధ్యాక్షులు కర్రీ మహేష్ నాయుడు,ప్రధాన కార్యదర్శి కొమరం దొరబాబు సీనియర్ నాయకులు ఐనవిల్లి భద్రం, తాళ్లూరి పవన్ కుమార్ రెడ్డి,తోకల గంగరాజు,కోండ్ల సురేష్ రెడ్డి,రైతులు తదితరులు, జనసేన మీడియా కోఆర్డినేటర్ కారం దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

## ఎమ్మార్వో ఆఫీస్ వద్ద నిరుపయోగంగా మూతపడి ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ తెరిపించండి

**జనగామ మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేసిన జనగామ అమ్మ ఫౌండేషన్ టీం**




**జనగామ,ఆగస్టు 02 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక**

జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ మరియు ఇల్లందుల ప్రవీణ్ జనగామ పట్టణంలో ఎమ్మార్వో ఆఫీస్ వద్దనున్న మూతపడి ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ తెరిపించండి మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేసి ఇబ్బంది పడుతున్న ప్రజల సమస్యలపై వివరించారు ఇక్కడి నుండి నర్మెట తరిగొప్పుల హుస్నాబాద్ వెళ్లే అటువంటి ప్రయాణికులు మరియు ప్రజలకు ఎమ్మార్వో ఆఫీస్ వద్ద వచ్చే ప్రజలకు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు పబ్లిక్ టాయిలెట్స్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు ప్రధాన కూడలియందు త్రాగునీరు ట్యాంకులను ఏర్పాటు చేసి ప్రజలకు దాహార్తి తీర్చాలి ఇక్కడ చిరు వ్యాపారస్తులకి మహిళలకు మరియు ప్రజలకు కూడా ఇబ్బందికరంగా ఉంది ఈ కార్యక్రమంలో ఇల్లందుల ప్రవీణ్, కొయ్యడ రవి పండుగ నరేష్ , బింగి నరసింహులు తదితరులు పాల్గొన్నారు

## జగదేవ్పూర్ మండల గ్రామాలకు నీటిని ఇవ్వాలి

**సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య**




కొడకండ్ల కాల్వ నుండి జగదేవ్పూర్ మండలంలోని గ్రామాలకు నీటిని విడుదల చేయాలని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా సంద బోయిన ఎల్లయ్య గత నెల రోజులుగా అనేక గ్రామాలలో వరి నాట్లు వేయడం జరిగిందని నీరు లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. కొండపోచమ్మ ప్రాజెక్టు నుండి నిర్మించిన చిన్న కాల్వలను జగదేవ్పూర్ మండల పరిధిలో పూర్తిగా నిర్మాణం చేయాలని మునిగడప తిమ్మాపూర్ ఇతర గ్రామాల పరిధిలోను చెరువులను నింపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కనుకయ్య ఐలయ్య పాల్గొన్నారు.

## ఈనెల 7వ తేదీన జరిగే సన్నాహా సమావేశా సదస్సుకు పెన్షన్ దారులు పాల్గొనాలని విజ్ఞప్తి.




సామాన్యుడి అస్త్రం ప్రతినిధి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో వికలాంగుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 7వ తేదీ రోజున పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ మన హుజురాబాద్ కు రానున్న సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గం లోని యావత్ పెన్షన్ దారులు అయినటువంటి వికలాంగులు వృద్ధులు వితంతువులు బీడీ కార్మికులు కండరాల క్షీణత ఇంటివారు పెన్షన్ వారు అందరూ హుజురాబాద్ లో జరుగు సన్నాహా సమావేశా సదస్సుకు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే గతంలో 2000 ఉన్న పెన్షన్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే వృద్ధులకు మహిళలకు 4000 వికలాంగులకు 6000 చొప్పున పెన్షన్స్ పెంచుతామని అన్నారు అధికారంలోకి వచ్చిన తర్వాత ఇస్తామని నమ్మబలి కారు కానీ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న పెన్షన్ ఊసేత్తాడం లేదు అందులో బాగంగ ఈనెల 7వ తేదీ రోజున హుజురాబాద్ సాయి రూప గార్డెన్ లో జరుగు సన్నాహక సమావేశ సదస్సుకు వృద్ధులు వికలాంగులు బీడీ కార్మికులు వితంతువులు పెన్షన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జ్ అంబాల రాజు మాదిగా, మిలో ఇశ్వార్జి, మిట్ప పల్లి రాజేష్.వి హెచ్ పి ఎస్ ఇంచార్జ్ ముత్యాల రంగయ్య, శనిగరపు రమేష్ మార్త కొమురయ్య, ఎంఆర్ పి ఎస్ రాష్ట్ర నాయకులు గుండ్ల నాని మాదిగ పాల్గోనారు.

## ప్రమాదవశాత్తు తాడిచెట్టుపై నుండి పడి గీత కార్మికునికి తీవ్ర గాయాల

సామాన్యుడి అస్త్రం ప్రతినిధి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ :



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన గుర్రపు లక్ష్మణ్ గౌడ్ అనే గీతా కార్మికుడు శుక్రవారం సాయంత్రం ప్రమాదవశాత్తు తాడిచెట్టు పై నుండి పడి తీవ్ర గాయాల పాలయ్యాడు.దినసరి వృత్తిలో భాగంగా ధర్మారం గ్రామానికి చెందిన గుర్రపు లక్ష్మణ్ గౌడ్, కల్లు గీసేందుకు తాడిచెట్టు ఎక్కగా ప్రమాదవశాత్తు చెట్టు పై నుండి జారి పడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. తీవ్రంగా గాయపడిన బాధితున్ని స్థానికంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించి పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాదులో చికిత్స నిమిత్తం తరలించారు. నిరుపేద కుటుంబానికి చెందిన గుర్రపు లక్ష్మణ్ గౌడ్ అనే గీతా కార్మికుని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గండి రంజిత్ కుమార్ గౌడ్ జమ్మికుంట మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు మారేపల్లి బిక్షపతి బొంగోని వీరన్న గౌడ్ లు కోరారు.

## జమ్మికుంటకు నూతనంగా వచ్చిన ఎంపీడీవోను శుభాకాంక్షలు



సామాన్యుడి అస్త్రం ప్రతినిధి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ :

జమ్మికుంట కు నూతనంగా విధులపై వచ్చినటువంటి ఎంపీడీవో విజయ్ కుమార్ ను ఈ రోజు జమ్మికుంట కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో శాల్వా కప్పి శుభాకాంక్షలు తెలపడం జరిగింది మరియు కొన్ని సమస్యల పట్ల ముఖ్యంగా దళిత బందు విషయంలో కూడా లబ్ధిదారులందరికీ న్యాయం జరిగే విధంగా చూడాలని చెప్పడం జరిగింది .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాతకాల ప్రవీణ్, మరియు 15 వార్డు అధ్యక్షులు మైస సురేష్,దొడ్డే నవీన్, రొమాల రాజుకుమార్, అజయ్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## ఎస్ఐ ఆరోగ్యం ఇది వ్యక్తి పేరు కాదు.. మంచికి మారుపేరు

సామాన్యుడి అస్త్రం ప్రతినిధి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ :



సంఘానికి ఆరోగ్యంసంస్కారానికి ఆరోగ్యం మంచికి ఆరోగ్యంమానవత్వానికి ఆరోగ్యం. ఆరుగురిలో అగ్రజుడు.అందరికి అన్నం పెట్టిన వాడు ఆపదలో ఉన్నవారికి నేనున్నానంటూ చేయూతను అందించిచేరదీసేవాడు.ఆరోగ్యం సమాజానికే సౌభాగ్యం. కోటలున్న నేమిపేటలున్న నేమిపట్టెడన్నం పెట్టేమనసు ఉన్న వాడేమహారాజు.ఆరోగ్యం అతను మన భాగ్యంఉద్యోగ సంఘంలోఉన్నతాశయం గలవాడు.పేదల పెన్నిధిఆపదల్లో ఆదుకునే ఆప్తుడు స్నేహానికి చెలికాడు.చెడుకు విలుకాడుగురు భక్తిలో మేటిఆటలో సాటిఅతనికి అతనే పోటీఅతనే ఆరోగ్యం.

# దళిత ఉద్యోగులు,జర్నలిస్ట్‌లపై వివక్షను ఖండిస్తున్నాం

**జర్నలిస్ట్ కాయితి బాలు పై 163 నిషేధం ఎత్తివేయాలి...**

**రౌండ్ టేబుల్ సమావేశంలో దళిత సంఘాలు డిమాండ్....**

సామాన్యుడి అస్త్రం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి (ఆగస్టు 02):

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది, కెవిపీస్ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి నాగరాజు అధ్యక్షతన పలు సంఘాలు నాయకులు పాల్గొని మాట్లాడుతూ.... జిల్లాలో దళిత జర్నలిస్టులు,దళిత ఉద్యోగస్తులు మరియు దళితులపై జరుగుతున్నా దాడులనూ ఖండిచారు, జర్నలిస్ట్ కాయితి బాలుపై 163 ను ఎత్తివేయాలి అన్నారు,పౌర హక్కులను ఉల్లఘింస్తున్న ప్రభుత్వ యంత్రాంగం తీరును ఖండిచారు,దళిత జర్నలిస్ట్ పై 163 నిషేధం తీసుకురావడం భావ ప్రకటన స్వేచ్ఛకు భంగం కలిగిస్తున్నారని అన్నారు, జిల్లాలో ప్రశ్నించే గొంతులను తొక్కేస్తూ పౌర హక్కులకు భంగం కలిగిస్తున్నారని, దళితపై కక్షపూరితంగా వ్యవహారించడాన్ని తప్పు పట్టారు, దళిత ఉద్యోగులను పక్షపూరితంగా ట్రాన్స్ఫర్లు చేసి ఇబ్బందుల గురి చేస్తున్నారని అన్నారు, ఈ విషయంపై స్పందించిన బాలు కాయితిపైన నిషేధం పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు వెంటనే 163 బిఎన్ఎస్ రద్దుచేసి నిషేధం ఎత్తివేయాలని డిమాండ్ చేశారు, ట్రాన్స్ఫర్ చేసిన, దళిత ప్రభుత్వ ఉపాధ్యాయులు ఏద స్థానానికి తీసుకురావాలని డిమాండ్ చేశారు లేకుంటే



దళిత సంఘాల ఆధ్వర్యంలో మా పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి మార్వాడి సుదర్శన్, బీ.ఎస్.పి రాష్ట్ర నాయకులు చాకలి రమేష్ మాల మహానాడు రాష్ట్ర నాయకులు జక్కుల రామచంద్రం దళితన్యాయవాదులు, వెంకట్,అనిల్ సుమన్ జర్నలిస్టు కూలీరి కిషోర్, డప్పులనరేష్ మల్యాల ప్రసాద్ డప్పుల కరుణాకర్,బహుజన కళాకారులూ గజ్జల అశోక్,గిరిజన సంఘం నాయకులు సురేష్ నాయక్,మహిళా సంఘం నాయకులు గూడెం సావిత్రి,నాయకులు కొమ్ము బాలయ్య, చిలవేరి చిరంజీవి గుండెం ప్రేమ్ కుమార్,తిరుపతి, దేవయ్య,పంగ తిరుపతి,పోచమల్లా సురేష్,బుర్ర తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# దళిత బందు సాధన సమితి పేరు వాడుకుంటున్న పైరవి దారులను, దళారులను వదిలిపెట్టం

**దళిత బందు సాధన సమితి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ సురేష్**

సామాన్యుడి అస్త్రం ప్రతినిధి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ :

గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం మొదటి విడత ఇచ్చిన తర్వాత రాష్ట్రంలో సాధారణ అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ దళిత బంధు పథకాన్ని కొనసాగించకుండా ఈ పథకాన్ని పట్టించుకోకుండా ఉన్న సందర్భంలో రెండో విడత రావలసిన లబ్ధిదారులు ఎంతమంది నిధులను విడుదల చేయాలని అధికారులను కలుస్తున్న క్రమంలో హుజురాబాద్ నియోజకవర్గం లోని లబ్ధిదారులందరూ మాకు సహకరించడం జరిగింది ఈ క్రమంలోనే దళిత బంధు సాధన సమితిని స్థాపించి నియోజకవర్గంలోని ప్రతి దళితుల్ని ఏకం చేసి ప్రభుత్వం మీద అనేక కార్యక్రమాలు చేయడం జరిగింది . ఇలా దళిత బంధు సాధన సమితి అనేకసార్లు ముందస్తు అరెస్టులు ఇంకా ఎన్నో కేసులు చాలా ఇబ్బందులకు గురైన తర్వాత ఈ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 27న రెండో విడత నిధులను ఇస్తున్నట్లు ఒక ప్రకటన చేసింది ఇది మొదలుకొని చాలా మంది సామాన్య లబ్ధిదారులను మధ్యవర్తిత్వం చేస్తూ మేము కూడా పోరాటం చేసిన వాళ్లమే అంటూ వాళ్లను ఇబ్బందులకు గురి చేస్తున్నారు అంతేకాకుండా నియోజకవర్గంలోని ప్రభుత్వ అధికారులను సాధన సమితి పేరు చెబుతూ మాకు పని చేయాలంటూ దౌర్జన్యంగా ఇబ్బందులు చేస్తూ ఉన్నారు కాబట్టి ఈ విషయాన్ని అటు లబ్ధిదారులు ఇటు ప్రభుత్వ అధికారులు



స్పందించి అలాంటి వ్యక్తులు చేత మోసపోకుండా ఇబ్బంది పడకుండా ఉండాలని దళిత బంధు సాధన సమితి ఒక ప్రకటనలో తెలియజేసింది అదేవిధంగా వీణవంక మండల ఇన్చార్జి అయిన మహంకాళి రమేష్ మరియు గాజుల కుమార్ ఆ మండలంలోని అన్ని గ్రామ కమిటీలను కలుపుకొని అనేక కార్యక్రమాలు సాధన సమితిగా చేయడం జరిగింది అదేవిధంగా జమ్మికుంటలో కోలుగూరి నరేష్ మరియు కోడెపాక రక్షిత్ లు ఈ మండలంలోని అన్ని గ్రామ కమిటీలను వేసుకొని సాధన సమితి సభ్యులుగా ఉన్నారు అలాగే ఇల్లంతకుంట మండలంలో రామంచ రాకేష్ మరియు ఇనుగాల బిక్షపతి అన్ని గ్రామ కమిటీలను కలుపుకొని అనేక పోరాటాలకు సహకరించిన వ్యక్తులు అదే విధంగా హుజురాబాద్ లో ఆకినపల్లి ఆకాష్ మరియు ఉదయ్ లు సాధన సమితి సభ్యులుగా అనేక కార్యక్రమాలు చేసాము కాబట్టి ఇకనుండి సాధన సమితి పేరు చెప్పుకొని ఎవరు ఎలాంటి చర్యలకు పాల్పడ్డా వారిపై దళిత బంధు సాధన సమితి కఠినమైన చర్యలలో భాగంగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరుగుతుంది కాబట్టి లబ్ధిదారులు మరియు ప్రభుత్వ అధికారులు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని దళితబందు సాధన సమితి కమిటీ తరుపున తెలియజేస్తున్నాం..

# సమగ్ర రైతు చట్టాన్ని రూపొందించాలి

**తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్ణ వెంకటరెడ్డి**

సామాన్యుడి అస్త్రం ప్రతినిధి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ :

హుజురాబాద్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర రైతు చట్టాలను రూపొందించి వాటి అమలుకు పగడ్బందీ చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్ణ వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఆఫీస్ బేరర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో రోజురోజుకు అన్నదాతల ఆత్మహత్యల పరంపర కొనసాగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సమగ్ర చట్టాలు లేకపోవడం మూలంగా రైతు అప్పుల పాలవుతూ వ్యవసాయాన్ని వదిలేసి పట్టణాలకు వలస పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేస్తామని ఎన్నికలకు ముందు వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీ అమలు చేయలేమని చేతులెత్తేసిందన్నారు. వ్యవసాయ ఉత్పత్తి ఖర్చుకు అదనంగా రెండింతలు సీటు కలిపి మద్దతు ధర నిర్ణయించాలని డిమాండ్ చేశారు. అన్ని రకాల వ్యవసాయ ఉత్పత్తులకు శాస్త్రీయ మద్దతు ధరలు కేంద్ర ప్రభుత్వమే నిర్ణయించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్కరణల చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రానికి సరిపడే విధంగా ఎరువులు సరఫరా చేయాలని, రాష్ట్రానిక్ యూరియా కోత విధించడం సిగ్గుచేటు అన్నారు.? రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమల్లో రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో



కాలేదన్నారు. రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. భూభారతిలో రైతు సమస్యలకు పరిష్కారం మార్గం రాష్ట్ర ప్రభుత్వమే చూపెట్టాలన్నారు. సదా బైనమాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో తీవ్రమైన యూరియా కొరత ఉందని వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు విక్రయిస్తున్నారని అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని డిస్ట్రిబ్యూటర్లతో అధికారులు మిలాకత్ అయ్యారని ఆరోపించారు. క్షేత్రస్థాయిలో స్టాక్ పాయింట్లు తనిఖీలు నిర్వహించి జిల్లా రైతాంగానికి సరిపడే విధంగా యూరియా నిల్వలు ఉంచాలని డిమాండ్ చేశారు. సన్న రకం వరి ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ఇస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుండి ధాన్యం సేకరించి నాలుగు నెలలు గడిచిన నేటికీ రైతుల అకౌంట్లో డబ్బులు వేయలేదని, వెంటనే రైతుల అకౌంట్లో డబ్బులు వేయాలని డిమాండ్ చేశారు. సర్వేనెంబర్ యూనిట్గా పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు మిల్ కురి వాసుదేవరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వెలమారెడ్డి రాజిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుండేటి వాసుదేవ్. జిల్లా సహాయ కార్యదర్శులు శీలం అశోక్, జూనుతుల జనారన్ తదితరులు పాల్గొన్నారు.

# కలం చేత బట్టి.. కాగితం మరిదెట్టి..

జర్నలిస్టుగా మారిపోయిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

వార్డులలో తిరుగుతూ ప్రజలతో మాట్లాడి సమస్యల సేకరణ..

విద్యుత్ సమస్య పై ప్రధానంగా దృష్టి..

మున్సిపల్ 6,7,8,9 వార్డులలో పర్యటన..





సామాన్యుడి అస్త్రం షాద్ నగర్

కాలనీ ఎలా ఉంది.. సమస్యలు ఉన్నాయా.. కరెంటు వస్తుందా లేదా.. ఏం కోరుకుంటున్నారు.. సాధారణంగా జర్నలిస్టులు కాలనీలో తిరుగుతూ పెన్ను, పేపర్ పట్టుకుని ఇలాంటి సమస్యల గురించి తెలుసుకొని రాస్తుంటారు. ప్రజలు వాళ్ళ ముందు సమస్యలు ప్రస్తావిస్తుంటారు. తాజాగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కూడా కాసేపు జర్నలిస్టు అవతారం ఎత్తి సమస్యలపై గురి పెట్టారు. పట్టణంలోని 6, 7, 8, 9 వార్డుల్లో తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ముఖ్యంగా విద్యుత్ సమస్యలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించిన ఆయన ఆయా వార్డుల్లో అవసరమున్న ట్రాన్స్ ఫార్మర్ లు, విద్యుత్ స్తంభాలు, వైర్లు వంటివి ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ఆయా వార్డులలో విద్యుత్తులో వోల్టేజి సమస్యలు తీవ్రంగా ఉండడం, స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్లు అవసరం మేరకు లేకపోవడం, కాలం చెల్లిన కరెంటు వైర్ల కారణంగా విద్యుత్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆరా వార్డుల్లో పర్యటించిన ఆయన సమస్యలకు వెంటనే పరిష్కారం చూపాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, రఘు, చెంది తిరుపతిరెడ్డి, ప్రవీణ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

**మున్సిపల్ ను అద్దంలా మారుద్దాం..**

షాద్ నగర్ మున్సిపల్ ను అద్దంలా అందంగా మార్చేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హామీ ఇచ్చారు. వార్డుల పర్యటన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత పాలకుల వైఫల్యం కారణంగా వార్డుల వారీగా ఎన్నో సమస్యలు ఉత్పన్నం అయ్యాయని పేర్కొన్నారు. వార్డుల వారీగా తిరుగుతూ సమస్యలను సేకరించి వాటిని పరిష్కరించేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తానని ఆయన వివరించారు. వార్డులలో విద్యుత్, తాగునీరు, రహదారులు, కాలువల సమస్యలు తన దృష్టికి వచ్చాయని వాటన్నింటినీ పరిష్కరిస్తారని ఆయన వివరించారు. ప్రజల వద్దకే నేరుగా వెళ్లి సమస్యలు తెలుసుకోవడం వల్ల పరిష్కారం దొరుకుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలో గ్రామీణ ప్రాంతాలలోనూ పర్యటించి సమస్యలు తెలుసుకుంటానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. సమస్యల విషయంలో రాజీలేని పోరాటం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి కూడా అభివృద్ధి విషయంలో వెనకడుగు వేయడం లేదని, అవసరమైన నిధులు సమకూరుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు డిఇ శ్యాంసుందర్ రెడ్డి, ఏడి సత్యనారాయణ, పట్టణ ఏఈ వినోద్ కుమార్, రూరల్ ఏఈ షణ్ముఖ రెడ్డి, పార్టీ శ్రేణులు అధికారులు అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు..

# అమ్మ కంటే గొప్పోళ్ళు కార్మికులు

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.

166 మంది మున్సిపల్ కార్మికులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం.

కార్మికులకు దసరా బోనస్ గా 2500 ప్రకటించిన ఎమ్మెల్యే



సామాన్యుడి అస్త్రం షాద్ నగర్

షాద్ నగర్ పట్టణ సుందరీకరణ కోసం అహర్నిశలు కష్టించే కార్మికులు అమ్మ కంటే గొప్పోళ్ళని, వారి కష్టాన్ని, కృషిని గుర్తించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. వన మహోత్సవంలో భాగంగా 100 రోజుల కార్యక్రమాన్ని చేపట్టిన మున్సిపల్ అధికారులు శనివారం మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై కార్మికులకు దుస్తులు, సరిపడా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... మున్సిపల్ సుందరీకరణ లో కార్మికులు ఒకరోజు పని చేయకపోయినా పరిశుభ్రత అస్తవ్యస్తంగా ఉంటుందని, నిరంతరం కార్మికులు పనిచేస్తూనే ఉంటారని ఇలాంటి వారికి శిరస్సు వంచి నమస్కరించాలని ఆయన కొనియాడారు. కార్మికులకు అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

**దసరా బోనస్ గా ఒక్కొక్క కార్మికుడికి 2500.**

రాబోయే దసరా సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న కార్మికులకు పండుగ బోనస్ గా 2500 లను తన సొంత నిధుల నుంచి అందజేయనున్నట్లు ఎమ్మెల్యే శంకర్ ప్రకటించారు. మున్సిపల్ కార్యాలయంలో ఉన్న కార్మిక విభాగాల్లో 100% పనిచేసినా కార్మికులలో డిపార్ట్మెంట్ కు ఇద్దరి చొప్పున 5వేల రూపాయలను అందజేసి, గాంధీ అవార్డులకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి మాట్లాడుతూ.. పట్టణ సుందరీకరణకు కార్మికులు కృషి చేస్తున్నారని, మరి అవసరాలకు అనుగుణంగా దుస్తులను, సభ్యులను చెప్పులను అందజేయడం జరుగుతుందన్నారు. మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న 166 మంది కార్మికులకు ఈ దుస్తులను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు చెంది తిరుపతిరెడ్డి, అగ్గనూరు బస్వం, పట్టణ అధ్యక్షులు చెన్నయ్య, రఘు, దంగు శీను, ఇబ్రహీం, యువనేత అందె మోహన్, మునావర్, ఖదీర్ మున్సిపల్ కార్యాలయ అధికారులు, సిబ్బంది, కార్మికులు తదితరులు ఉన్నారు..

# కమ్యూనిస్టులు బలపడితేనే దేశంలో ప్రజాస్వామ్యం కాపాడబడుతుంది

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్

జనగామ,ఆగస్టు 02 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక



దేశంలో కమ్యూనిస్టులు బలపడితేనే దేశంలో ప్రజాస్వామ్యం కాపాడడంతో పాటు ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ అన్నారు. శనివారం రోజున జనగామ లోని పూసల భవన్లో జరిగిన పార్టీ జిల్లా శాఖ కార్యదర్శిల సమావేశం కు రాపర్తి రాజు అధ్యక్షత వహించగా ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా అబ్బాస్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో స్వతంత్ర అనంతరం బూర్జువా పాలకవర్గాలు అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాల వలన దేశంలోని ప్రజలు పేదరికంతోపాటు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు ఓట్ల రాజకీయాలు తప్ప ప్రజల అభివృద్ధికి చేసింది శూన్యం అని దేశంలో అన్ని వనరులున్న అభివృద్ధికి నోచుకోక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు దేశంలో చదువుకున్న యువత మేధస్సును ఉపయోగించుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి దేశం అభివృద్ధి చెందాలంటే విద్యా వైద్యం ఉచితంగా అందించాలన్నారు ప్రజల సంపాదనలో ఎక్కువ శాతం విద్యా వైద్యం కోసం ఖర్చు చేసి కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నాయి అన్నారు ప్రజా సమస్యలు ప్రశ్నించకుండా నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రశ్నించిన వారిని అణిచివేస్తున్నారు ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారు రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు చేస్తున్నారు ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే దేశంలో కమ్యూనిస్టు పార్టీలు బలపడాలని దానికి ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమాల్లోకి రావాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ ంలో ధరణి లో ఉన్న సమస్యలతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు వరంగా మారిన ధరణి మార్చి రైతాంగానికి ఉపయోగపడే భూభారతి చట్టం తీసుకువస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతున్న సమస్యలు పరిష్కారం కావడం లేదు గ్రామాల్లో సదస్సు నిర్వహించి దరఖాస్తులు తీసుకున్న అధికారి యంత్రాంగం రైతుల సమస్యలు పరిష్కరించకుండా కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటున్నారు చిన్న చిన్న కారణాలు చూపు రైతుల భూ సమస్యలు పరిష్కరించడం లేదు. దీంతోపాటు జిల్లాలో వర్షా బావ పరిస్థితుల వలన రైతుల పంటలు ఎండిపోతున్నాయి వెంటనే జిల్లాలో చెరువు కుంటలు నింపి రైతులకు ప్రజలకు సాగు తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఇర్రి అహల్య సింగారపు రమేష్ రాపర్తి సోమయ్య బొట్ల శేఖర్ జిల్లా కమిటీ సభ్యులు జోగు ప్రకాష్ బెల్లంకొండ వెంకటేష్ భూక్య చందు నాయక్ పుత్కనూరు ఉపేందర్ బోడ నరేందర్ చిట్యాల సోమన్న కొడపాక యాకయ్య మండల కార్యదర్శులు గంగాపురం మహేందర్ గుండెబోయిన రాజు ఇంటి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కార్మికులకు పని ఒత్తిడి తగ్గించాలి

## పాత యంత్రాలను తొలగించి కొత్త యంత్రాలు పెట్టాలి



సామాన్యుడి అస్త్రం ప్రతినిధి , గోదావరిఖని టౌన్ ఆగష్టు 2

మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ కేకే 5 గనిలో శుక్రవారం రెండో షిఫ్టులో ఎస్డిఎల్ ఆపరేటర్ శ్రావణ్ మృతి చెందిన విషయం తెలిసిందే గని లో యంత్రాలు పని చేయడం లేదు అని అధికారులకు కార్మికులు ఎన్ని సార్లు చెప్పిన అధికారుల తీరు మారకపోవడం పాత యంత్రాలను తీసి కొత్త యంత్రాలను పెట్టండి అని చాలా సార్లు చెప్పాము అయిన కూడా పాత యంత్రాలను తొలగించకుండా వాటిని కొనసాగిస్తున్నారు ఏది అయినా సమస్య మీద అధికారి దగ్గరికి వెళ్తే మొన్న బాగానే మాట్లాడవు కథ ఇప్పుడు సంతకం పెట్ట నిను అని కార్మికులను అధికారులు ఇబ్బంది కి గురి చేస్తున్నారు కార్మికుల సమస్యలు అధికారులు కు కాక పోతే ఇంకా ఎవరికి చెప్పుకుంటాం అని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మాకు ఎట్ల న్యాయం చేస్తారు అని కార్మికులు ప్రశ్నిస్తున్నారు

# ఆర్యవైశ్య హిందూ స్మశాన వాటిక కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన



సామాన్యుడి అస్త్రం ప్రతినిధి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ :

హుజురాబాద్ పట్టణ శివారులోని రంగనాయకుల గుట్ట సమీపంలో గల ఆర్యవైశ్య హిందూ స్మశాన వాటిక చుట్టూ ఫినిషింగ్ వైరు వేయించేందుకు రూ.5 లక్షల మున్సిపల్ నిధులు మంజూరూ కాగా ఈ రోజు ఆ పనులు చేపట్టేందుకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సకాలంలో నాణ్యతతో పనులు పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఈ (అసిస్టెంట్ ఇంజనీర్) సాంబరాజు, ఆర్య వైశ్య సంఘ నాయకులు గందె శ్రీనివాస్, హరిశంకర్, నార్ల రాజేందర్, గర్రెపల్లి శ్రీనివాస్, కటకం సత్యనారాయణ, నూక శ్రీనివాస్, రేణికుంట్ల సురేష్, నార్ల శ్రీనివాస్, అయిత బిక్షపతి, అయిత సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహాల వద్ద చెత్త చూసి ఊరుకోలేక

## చేతిలో చీపురు పట్టిన బీజేపీ పసుపుల ప్రశాంత్ ముదిరాజ్



సామాన్యుడి అస్త్రం షాద్ నగర్

బీజేపీ నిర్వహించిన బీసీ మహాధర్నా కార్యక్రమానికి బయలుదేరుతున్న సమయంలో షాద్ నగర్ పట్టణంలోని ప్రధాన కూడలిలో గల విగ్రహాల చుట్టూ అశుభ్రతను గమనించిన బీజేపీ యువ నాయకుడు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ తీవ్రంగా స్పందించారు. నలుగురి బాధ్యత అని విస్మరిస్తున్న సమయంలో, జనాలను కళ్ళు తెరిచేలా చేస్తూ, తానే స్వయంగా చేతిలో చీపురు పట్టి శుభ్రత కార్యక్రమాన్ని ప్రారంభించడం ప్రజల హృదయాలను తాకింది.పరిపాలన పరంగా పాలకులు నిర్లక్ష్యం చేస్తూ విగ్రహాల చుట్టూ చెత్త పేరుకోవడానికి గల కారణంగా ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్న తరుణంలో, ఓ యువ నాయకుడు తన మార్గాన్ని విడిచి ఇలా స్వచ్ఛత కోసం స్వయంగా పని చేయడం నేడు అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది.ఈ సందర్భంగా ఆయన అధికారులకు గట్టి హితవు పలుకుతూ,ప్రతి రోజూ విగ్రహాల వద్ద శుభ్రత కార్యక్రమం తప్పనిసరి. జయంతి,వర్ధంతుల నాడు కాదు%ా% ప్రజల హృదయంలో వారి స్ఫూర్తి జీవించాలంటే, దానిని ప్రాక్టికల్‌గా చూపించాలి," అంటూ వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బోయ కుర్మయ్య, శివలింగం, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## ఎంపీడీకే అరుణ, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింలులకు వివాహా పత్రికలు అందజేసిన బిజెపి నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి





సామాన్యుడి అస్త్రం షాద్ నగర్

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు షాద్ నగర్ సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి తన సోదరుడు కుమార్తె వివాహానికి ప్రముఖులను ఆహ్వానించారు. ఈనెల 14న జరగబోయే తన సోదరుడు కూతురు వివాహం కోసం పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ, అదేవిధంగా తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలులకు వివాహ పత్రికలను అందజేశారు. సకుటుంబ సపరివార సమేతంగా వివాహ మహోత్సవానికి విచ్చేసి వధూవరులను ఆశీర్వదించాలని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి కోరారు..

## హైకోర్టు జడ్జిని కలిసిన బిజెపి నాయకులు



జనగామ,ఆగస్టు 02 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక

జనగామ జిల్లా కోర్టుకి హైకోర్టు జడ్జి జనగామ పోర్టుపులియో జీ. అనిల్ కుమార్ వచ్చి జిల్లా కోర్టు ఆవరణలో క్యాంటీన్ మరియు జిరాక్స్ ఆఫీస్ ని ఓపెన్ చేయడం జరిగింది. హైకోర్టు జడ్జి గారైన జి అనిల్ కుమార్ ని బిజెపి నాయకులు పెద్దోజు జగదీష్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది . అదేవిధంగా లాయర్లు మంచాల రవీందర్ పెండ్యాల మహిధర్ రావు, కోట శంకర్, నరసింహ, మాలతి ప్రసాద్, దూసర శివకృష్ణ, మొదలగువారు కలవడం జరిగింది

## పెద్దమ్మ ఆలయా నిర్మాణానికి మాజీ జడ్పీటీసీ మాజీ వైస్ ఎంపీపీ విరాళాలు

**కడ్తాల్ మండల మాజీ జడ్పిటీసి దశరథ్ నాయక్**
**మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్**



సామాన్యుడి అస్త్రం దినపత్రిక ఆగస్టు 02 కల్వకుర్తి నియోజకవర్గం (కడ్తాల్ ):

కడ్తాల్ మండల పరిధిలో ముదిరాజుల ఆరాధ్యదైవమైన అపర్ణ పెద్దమ్మ దేవాలయం నిర్మాణానికి కావాల్సిన ఆర్థిక సహాయం మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ తన ట్రస్ట్ 1,50,000 నగదు విరాళాల అందించగా మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ 2,50,000 వేల రూపాయల నగదు విరాళం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ నిర్మాణం భవ్యంగా సాగాలని, భక్తులంతా ఐక్యంగా ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ ఆలయం ముదిరాజుల సమాజ ఆధ్యాత్మిక శక్తి కేంద్రంగా నిలవాలని కోరారు. కడ్తాల్ దైవాభివృద్ధికి కూడా దోహదం చేస్తుందని పేర్కొన్నారు. అనంతరం కమ్యూనిటీ పెద్దలు మాట్లాడుతూ పెద్దమ్మ అమ్మవారి ఆశీర్వాదాలు ముదిరాజులపై ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. అమ్మవారి ఆలయ అభివృద్ధి కోసం జర్పుల దశరథ్ నాయక్ ఆనంద్ చేసిన సహకారం పలువురికి ఆదర్శంగా కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘము అధ్యక్షులు కేశని యాదయ్య ముదిరాజ్, బోల సత్యనారాయణ, బాలయ్య, బుచ్చయ్య, మిగడి జంగయ్య, రాఘవేందర్, హెచ్ఆర్ మహేష్, నర్సింహ, శేఖర్, కృష్ణ, రమేష్, లాయక్ అలీ, వెంకటేష్, సైదులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించడం మన బాధ్యత..





**ఐక్యత పౌండేషన్ నిర్మాణ దాత మరియు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ..**

సామాన్యుడి అస్త్రం ప్రతినిధి ఆగష్టు 02 కల్వకుర్తి నియోజకవర్గం (లింగసానిపల్లి):

కల్వకుర్తి మండలం లింగసానిపల్లి గ్రామంలో పునర్నిర్మాణంలో ఉన్న శివాలయ,రామాలయాన్ని సందర్శించిన దేవాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న సుంకిరెడ్డి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది, ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ దేవాలయాలు పునర్నిర్మాణాలు మన సంస్కృతి,సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించే విలువైన సంపద అని,వీటిని కాపాడుకోవడం మన బాధ్యత అని,సమాజంలో,ప్రజలలో భక్తి భావం,శాంతిని పెంచే గొప్ప మార్గాలని,దేవాలయాల రక్షణ మన బాధ్యత అని తెలియజేస్తూ, లింగసానిపల్లి గ్రామం శివాలయ,రామాలయ దేవాలయ నిర్మాణం చాలా పెద్ద ఎత్తున గొప్పగా చేపట్టడం సంతోషకరమని తెలుపుతూ,తన వంతు సహకారంగా దేవాలయ అభివృద్ధికి తోడ్పాటును అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు,దేవాలయ కమిటి సభ్యులు మాట్లాడుతూ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దేవాలయాల అభివృద్ధికి నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున సహాయ సహకారాలు అందిస్తున్నారని, మా దేవాలయాన్ని సందర్శించి,అభివృద్ధికి తన వంతు తోడ్పాటును అందిస్తున్నందుకు ఆనందంగా ఉందని,సుంకిరెడ్డి గారు ఆంజనేయస్వామి ఆశీస్సులతో గొప్ప లక్ష్యాలను చేరుకోవాలని కోరుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు సంగం రాములు,శేఖర్ రెడ్డి,వినోద్ రెడ్డి,బృంగి కిరణ్ కుమార్,వెంకటేశ్వర్లు,నాగరాజు, సత్యం, శ్రీనివాసాచారి,మల్లయ్య, మనెమ్మ లతో పాటు పాల్గొన్నారు.

## చింతలపల్లి గ్రామంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**తల్లిపాల వారోత్సవాలు తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేస్తుంది:డాక్టర్ విజయలక్ష్మి**

-సామాన్యుడి అస్త్రం ఆగస్టు 02 కల్వకుర్తి నియోజకవర్గం)




ఆమనగల్లు మండలం చింతలపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ అనిత, డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. నవమాసాలు మోసి బిడ్డను పెంచడంలో తల్లి పాత్ర చాలా ప్రత్యేకమైంది. అలాగే తల్లి పాలల్లో మహా శక్తి ఉంది అని, పుట్టిన వెంటనే బిడ్డకు పాలు ఇవ్వడం చాలా అవసరం, దీనిపై అవగాహన కల్పించటం కొరకే నేటి నుంచి తల్లిపాల వారోత్సవాలు దేశంలో ప్రతి రాష్ట్రంలో ప్రారంభం అయ్యవని, పిల్లల సక్రమైన అభివృద్ధికి తల్లిపాలు చాలా అవసరం, బిడ్డకు పోషకాహారాన్ని ఇవ్వటమే కాదు తల్లి బిడ్డల బాంధవ్యాన్ని పెంచుతుంది. పసివయసులో తీవ్రవైన వ్యాధుల బారిన పడకుండా తల్లిపాలు బద్రతనిస్తాయి. మొదటి టీకాగ పనిచేస్తాయి. తల్లిపాల వారోత్సవాలు తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేస్తాయి. ప్రతి సంవత్సరం ఆగష్టు 01 నుండి ఆగష్టు 07 వరకు 120 దేశాలకు పైగా తల్లిపాల వారోత్సవాలు ఘనంగా జరుగుతాయి. తల్లిపాలు బిడ్డకు మొదటి ఆరునెలల పాటు తల్లిపాలు ముఖ్యమైనవి. ఇది పిల్లల ఎదుగుదలకి,వ్యాధినిరోధక శక్తిని పెంచటానికి ఎంతో అవసరం. తల్లిపాలు తల్లికి బిడ్డకి బంధాన్ని బలపరుస్తుంది. అలాగే విటమిన్లు, ప్రోటిన్లు, ప్యాట్ వంటివి తల్లి పాలల్లోనే లబిస్తాయి. తల్లిపాలు త్రాగటం వల్ల పిల్లలు సురక్షితంగా,ఆరోగ్యంగా ఎదుగుతారు. దేశంలో కేంద్ర ప్రభుత్వం, ఐసిడిఎస్ అధ్వర్యంలో ఈ వారోత్సవాలు నిర్వహిస్తారని గ్రామంలోని తల్లులకు తల్లిపాల వారోత్సవాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయురాలు జ్యోతిర్మయి, ఏఎన్ఎంలు బలమని,శారద, అంగన్వాడి ఇంచార్జులు టీ.పద్మ, పి.పద్మ,ఆశాలు అనిత,శామంత,గ్రామంలోని గర్భిణీలు,బాలింతలు లావణ్య,నర్మద, గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొన్నారు.

## ఎనుముల నారాయణ రెడ్డి కుటుంబాన్ని పరామర్శ

**ఐక్యత పౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి:**



సామాన్యుడి అస్త్రం ప్రతినిధి ఆగస్టు 02

కల్వకుర్తి నియోజకవర్గం (వెల్దండ): వెల్దండ మండలం బండోనిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఎనుముల నారాయణ రెడ్డి కుటుంబ సభ్యులను మరియు వారి కుమారుడు ఎనుముల శేఖర్ రెడ్డి వారి స్వగ్రామం బండోనిపల్లిలో కలిసి పరామర్శించి,వారికి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన.. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులుమరియు టాస్క్ -సి .ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అదే విధంగా మీ కుటుంబానికి అండగా ఎలాంటి సహాయం చేయడానికి మా పౌండేషన్ అందుబాటులో ఉంటుంది. ఈ కార్యక్రమంలో స్థానికులు ఉమాపతి, బిక్షపతి, ఉపేందర్, రవి, సురేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం బెల్ట్ దందా

**పల్లె గ్రామాల్లో బెల్ట్ షాపులు జోరు**
**పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు**
**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు పక్కదారి**

రాజనగరం మండలం. సామాన్యుడు అస్త్రం

రాజమండ్రి జిఎస్ఎల్ హాస్పిటల్ ఎదురుగా హ్యాపీ వైన్ షాప్ నుండి రోజు రోజుకి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా బెల్ట్ షాపులకి సంచుల్లో పెట్టి 100 బాటిల్ చొప్పున తరలిస్తున్నారు. ఈ అక్రమ మద్యానికి అడ్డు అదుపు లేకుండా పోయింది ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక్కొక్క వ్యక్తికి మూడు బాటిల్ కన్నా ఎక్కువ ఇవ్వకూడదని ఆదేశాలు జారీ చేసిన హ్యాపీ షాప్ లో కావలిసిన అన్ని కోటర్ బీరు బాటిల్ ఇవ్వడం జరుగుతుంది. రాజానగరం పరిధిలో ఉన్న పల్లె గ్రామాల్లో బెల్ట్ షాపులు ఏరై పరుతున్నాయి. ఇంక అక్రమ మద్యం సరఫరా జరుగుతున్న ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోకపోతే కొసమెరుపు పల్లె గ్రామాల్లో బెల్ట్ షాపులు నడిపించే వ్యాపారస్తులు ఒకో కోటరాకు అదనంగా 30 రూపాయలు తీసుకోవడం జరుగుతుంది. ఇంత అక్రమాలు జరుగుతున్న సంబంధించిన శాఖ అధి కారులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలు కూడా పట్టించుకోకపోవడం రాజమహేంద్రవరం ఎక్సైజ్ శాఖ అధికారుల పనితీరు ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు జీవ ప్రకారం వైన్ షాపుల వద్ద చిట్టింగు ఏర్పాట్లకు అనుమతి లేదు ప్రభుత్వం ఆదేశాల మేరకు జీవో ప్రకారం వైన్ షాపులు వద్ద చిట్టింగు కు ఎటువంటి అనుమతులు లేకపోయినా అక్కడ ఓటరు ప్యాకెట్లు గాసులు డ్రింక్స్ అమ్మకాలు జోరుగా జరుగుతుంది. ఇంత జరుగుతున్న ఎక్సైజ్ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు



**5 లక్షలు జరిమానా విధిస్తారా**

హ్యాపీ వైన్ షాప్ అక్రమంగా మద్యం అమ్మకాలు పైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం 5 లక్షల రూపాయలు జరిమానా ఇది ఇస్తారా లేదా అనేది తర్వాత భాగంలో చూద్దాం

## బీసీలను మోసం చేసిన కాంగ్రెస్‌కు ప్రజలే బుద్ధి చెప్తారు

**బీసీలపై ప్రేమ ఉంటే సీఎంపదవిని బీసీలకు అప్పగించు పసుపులప్రశాంత్**

సామాన్యుడి అస్త్రం షాద్ నగర్




ఇందిరా పార్క్‌లో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ మహాధర్నా సందర్భంగా మీడియా ప్రతినిధుల ప్రశ్నలకు సమాధానమిస్తూ బీజేపీ యువనేత పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ తీవ్రంగా స్పందించారు. "ఎన్నికల ముందు బీసీలపై అపార ప్రేమ చూపించిన రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మాట మార్చడం విచారకరం. 42% రిజర్వేషన్లు కల్పిస్తానన్న హామీని గాలిలో కలిపేశారు. ఇప్పుడు మాత్రం కేంద్రం చెయ్యాలి, ముస్లింలను యాడ్ చేస్తాం, ఆర్డినెన్స్ తీసుకొస్తాం అని మాయ మాటలు చెబుతున్నారు. ఇవన్నీ ముందే తెలియవా? అప్పుడు ఎందుకు మాట్లాడలేదు? అలాగే, పసుపుల ప్రశాంత్ మండిపడి ఇలా అన్నారు. బీసీలపై నిజమైన ప్రేమ ఉంటే, ముందుగా నీ సీఎం పదవికి రాజీనామా చేసి బీసీల చేతిలో పెట్టు. 42% బీసీలున్నారు అంటే మంత్రి పదవుల్లో ఎందుకు ఇవ్వలేదు? కేవలం ఓట్లు అడిగేటప్పుడే బీసీలు గుర్తొస్తారా? చివరగా ఆయన ప్రజలకు పిలుపునిస్తూ ఇలా హెచ్చరించారు: "ఇది బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పే సమయం. స్థానిక ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్పేరు!" కేవలం ఓట్లు కోసం ప్రేమ నటన చేస్తే బీసీలు ఊరుకునే పరిస్థితి లేదు. ప్రజలు చూస్తున్నారు. స్థానిక ఎన్నికల్లో రేవంత్ రెడ్డికి తగిన బుద్ధి చెబుతారు" అంటూ హెచ్చరించారు. ఇది కేవలం బీసీలకు ప్రాధాన్యత లేని ప్రభుత్వాన్ని ఎదిరించే మొదటి అడుగు మాత్రమేనని, ఇక మీదట బీజేపీ బలంగా బీసీల గొంతుగా నిలుస్తుందన్నారు..